ఈనాడు
విజయనగరం
మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు

ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తారా?

- 'సంకల్పంతో సాకారం'లో నిర్వాహకులపై కేంద్ర మంత్రి అశోక్ ఆగ్రహం

పార్వతీపురం/గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంకల్పంతో సాకారం (సంకల్ప సే సిద్ధి) కార్యక్రమంలో కేంద్ర మంత్రి పి.అశోక్‌గజపతిరాజు తన ఉగ్రరూపాన్ని చూపించారు. పార్వతీపురం సమీపంలోని ఉద్యానవన కళాశాలలో నిర్వాహకులు చేసిన ఏర్పాట్లు కార్యక్రమాన్ని అపహాస్యం చేయడమే కాకుండా ప్రభుత్వం పరువు తీసేలా ఉన్నాయంటూ ఆయన ఆగ్రహంతో ఊగిపోయారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చేసిన ప్రతీ పని మంత్రికి చిరాకును తెప్పించింది. తొలుత సంకల్పంతో సాకారం కార్యక్రమంలో వ్యవసాయ దిగుబడులు రెండింతలు ఎలా (మిగతా 15వ పేజీలో)




ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అశోక్‌గజపతిరాజు

15లో **అన్నదాతా మన్నించు..** ● క్షమాపణ కోరిన కేంద్రమంత్రి

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు **ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్** వివరాలు 3వ పేజీలో

మధ్యపేజీల్లో
జన భాషకు జేజేలు
నేడు తెలుగు దినోత్సవం





మహాకవీ మనసాస్మరామి!

- ఘనంగా కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు
- గురజాడ రచనలు ఎప్పటికీ సజీవమే: మంత్రి గంటా
- ప్రముఖులు, సాహితీ అభిమానుల నివాళులు

మహాకవి గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకం ప్రదర్శితమై 125 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఉత్సవాలు విజయనగరంలో ఘనంగా జరిగాయి. మంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రభుత్వ మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సాహితీ వేత్తలు, గురజాడ కుటుంబీకులు హాజరై గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురజాడ స్మారక భవనానికి ఊరేగింపుగా వెళ్తున్న దృశ్యమిది. - వివరాలు 16లో



ముంచెత్తిన వానలు

- పార్వతీపురం మండలంలో పోటెత్తిన వాగులు
- కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేత
- నీటి మునిగిన పంట పొలాలు

పార్వతీపురం, న్యూస్‌టుడే

రెండ్రోజులుగా పార్వతీపురం డివిజన్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటివరకు నాట్లు పడని ప్రాంతాల్లో వర్షాలు వ్యవసాయానికి ఊతం ఇచ్చాయి. భారీవర్షాలు కురిసిన కురుపాం, గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి కొమరాడ ప్రాంతాల్లో ఒకింత ఇబ్బందులు ఎదురయ్యాయి. గరుగుబిల్లి మండలంలో వర్షాలకు తడిసిన గోడ కూలి ఓ మహిళ మృతి చెందింది. పార్వతీపురం మండలంలో సాకిగెడ్డకు వరద నీరు పోటెత్తడంతో జమదాల, పుట్టూరు,. తాళ్లబురిడి తదితర ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం (మిగతా 15వ పేజీలో)



పార్వతీపురంలో రాజీవ్‌గృహ కల్ప సముదాయంలోకి చేరిన నీటిని పాత్రలతో తోడుతున్న పిల్లలు



మార్కొండపుట్టి పంట పొలాల్లో ప్రవహిస్తున్న వర్షం నీరు



పార్వతీపురం మండలం పుట్టూరు చేరువలో గెడ్డ ప్రవాహంలో వస్తున్న వాహనదారులు

13లో **ప్రమాదమా? హత్యా..?**

- విజయనగరం పురపాలిక కార్యాలయ సమీప కాలువలో మృతదేహం
- కనిపించని మంత్రి కార్యాలయ ఉద్యోగి
- నాలుగు రోజుల కిందట విజయనగరం వచ్చినట్లు సమాచారం

కుండపోత..


తోటపల్లి స్పిల్‌వే రెగ్యులేటరు నుంచి అదనపు నీటిప్రవాహం


గరుగుబిల్లి మండలం నందివానివలసలో గండి పడిన తామరచెరువు


పార్వతీపురం మండలం చినబొండపల్లి వద్ద రోడ్డుపై కూలిన చెట్టు కొమ్మలను తొలగిస్తున్న కూలీలు


జియ్యమ్మవలస మండలం పరజపాడు గదబవలసలోని జగన్నాథసాగరం చెరువుకు గండిపడడంతో వృథా పోతున్న నీరు

రెండ్రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలతో వాగులు, గెడ్డలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. పార్వతీపురం డివిజన్‌లో రెండ్రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చెరువులు గండ్లు పడడంతో నీరంతా దిగువకు వృథాగా వెళ్లిపోయింది. పంట పొలాలు నీట మునిగాయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి. ఏజెన్సీలో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

– న్యూస్‌టుడే బృందం


గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్‌పేట సమీపంలో నీటితో నిండిన పంట పొలాలు


జియ్యమ్మవలస మండలం బాసంగిలో పాఠశాలను చుట్టుముట్టిన నాగావళి నీరు


పార్వతీపురంలో వరహాలు గెడ్డ ఉప్పొంగి రాజీవ్ గృహ సముదాయంలోకి చేరిన వరదనీరు


బలిజిపేట మండలం నారాయణపురం వద్ద ఉద్ధృతంగా ప్రవహిన్న సువర్ణముఖినది

వర్షపాతం ఇలా ఉంది మండలం	కొమరాడ	గరుగుబిల్లి	కురుపాం	జియ్యమ్మవలస	జి.ఎల్.పురం	పార్వతీపురం	మక్కువ	సీతానగరం	బలిజిపేట	బొబ్బిలి	సాలూరు	పాచిపెంట	రామభద్రపురం	తెర్లాం	బాడంగి
వర్షపాతం(మి.మీలలో)	94.2	89.6	158.2	75.2	19.2	77.4	51	78.2	39.8	18.2	44.2	25.2	49.2	11.4	11.8

చూచిరాతల పరీక్షలు...!

- శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం దూరవిద్య పరీక్షలపై ఆరోపణలు
- చరవాణిలతో పరీక్ష కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు
- విద్యార్థులకు దగ్గర దగ్గరగా సీట్ల కేటాయింపు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: దూరవిద్య పరీక్షలు దందాలకు చిరునామాగా మారాయి. అభ్యర్థుల నుంచి అక్రమ వసూళ్లతో ప్రైవేటులో ఈ పరీక్షల నిర్వహణ లోపబూయిష్టంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల కేంద్రాలుగా పరీక్షలను నిర్వహించాలని యూజీసీ ఆదేశాల మేరకు జిల్లాలో తొలిసారిగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డిగ్రీ, పీజీ దూరవిద్య పరీక్షలకు మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాలకు పరీక్ష కేంద్రాన్ని కేటాయించారు. ప్రైవేటు మాదిరిగానే ఇక్కడా పరీక్షల నిర్వహణ అబాసుపాలవుతోంది. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం దూరవిద్య డిగ్రీ, పీజీ కోర్సులకు పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. సోమవారం నుంచి సెప్టెంబరు అయిదో తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు మొత్తంగా 919 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9.00 నుంచి 12.00 , మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 గంటలవరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. తొలిరోజైన సోమవారం 172 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షల్లో నిబంధనలు ఎక్కడా కానరాలేదు. అనేక లోపాలు 'న్యూస్‌టుడే' పరిశీలనలో వెలుగుచూశాయి. విశ్వవిద్యాలయం పూర్తిగా పర్యవేక్షణ బాధ్యతలు కేంద్రానికే వదిలేయడంతో పరీక్షల నిర్వహణలో డొల్లతనం వెలుగు చూస్తుంది.



దగ్గర దగ్గరగా కూర్చొని పరీక్ష రాస్తున్న అభ్యర్థులు



పరీక్ష కేంద్రం వద్దే చరవాణిలో ఇన్విజిలేటరు

పోలీసు భద్రత ఏర్పాటుకు చర్యలు

విద్యార్థుల మధ్య దూరం తగ్గినా అందరికీ వేర్వేరు సబ్జెక్టులున్నాయి. కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాల మేరకు ఏర్పాట్లు చేశాం. పోలీసు భద్రతకోసం అధికారులకు రాయాలనుకుంటున్నాం. పరీక్షల నిర్వహణ అంతా సక్రమంగా జరుగుతుంది. డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు అవాస్తవం. **- స్వప్నహైందవి, పరీక్షల నిర్వహణాధికారిణి**

కానరాని నిబంధనలు...

- పరీక్ష కేంద్రం అంటే ప్రభుత్వపరంగా పోలీసు యంత్రాంగం ఉండాలి. ఇక్కడ ప్రైవేటు భద్రతను నియమించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
- ప్రశ్నపత్రాలను ముందుగా పోలీసుస్టేషను లేదా బ్యాంకు, తపాలాలో భద్రపరుస్తారు. పరీక్ష సమయం ముందు నిర్దేశించిన సమయానికి ప్రశ్నపత్రాలను తీసుకురావాలి. ప్రశ్నపత్రాలు పరీక్షకేంద్రంలోనే ఉన్నాయి. దీనివలన లీకేజీలకు ఆస్కారముంది.
- ఇన్విజిలేటర్లు చరవాణిలు ఉపయోగించకూడదు. కేంద్రాల వద్దే వారంతా పరీక్షల సమయంలోనే చరవాణిలతో మాట్లాడుతూ చక్కర్లు కొడుతున్నారు.
- విద్యార్థికి, విద్యార్థికి మధ్య కనీస దూరం పాటించాలనే నిబంధన పాటించలేదు. ఒక బెంచీకి ముగ్గురు విద్యార్థులను కేటాయించారు.
- పరీక్ష కేంద్రంలో విద్యార్థులు చూచిరాతలకు యథేచ్ఛగా పాల్పడుతున్నారు. బయట వ్యక్తుల రాకను గమనించి వారికి సూచించి అప్రమత్తం చేస్తున్న పరిస్థితి ఉంది. చిట్టీలను అప్పటికప్పుడు చూసి జేబులో పెట్టుకుంటున్న పరిస్థితి ఉంది. బ్యాగులు, పుస్తకాలు కేంద్రంలో గదుల్లోనే ఉంచుతున్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశీలకులు, ఇతరులు వచ్చినపుడు బిక్కముఖాలు వేసుకుని కనిపిస్తున్నారు. తనిఖీలు లేకపోవడంతో లోపాయికారీకి ఆస్కారమిస్తుంది.
- విద్యార్థులు పరీక్షలకు చూచిరాతల నిమిత్తం నగదుమొత్తాలు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ఒక్కో విద్యార్థి దగ్గర ఒక్కోలా వేల రూపాయలు వసూలు చేసినట్లు ప్రచారం ఉంది.
- పరీక్షకేంద్రంలో పరిశీలకుల నియామకాలు అనుమానాలకు తావిస్తోంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కె.వెంకటరావును నియమించారు. కృష్ణా జిల్లాకు చెందిన రంగాచార్యులను నియమించారు. నియామకంపై కళాశాల ప్రధానాచార్యులకే అధికారం ఇవ్వడంతో అనుకూలమైన వ్యక్తులను నియమించినట్లు ఆరోపణలున్నాయి.

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు
ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్

విశాఖపట్నం: ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు.

ఫీజు : రూ. 9500/-

శిక్షణ కాలం: 3 రోజులు (సెప్టెంబరు 1, 2, 3 తేదీలు)

సమయం: ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు.

శిక్షణ స్థలం : డాల్ఫిన్ హోటల్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం.

- రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ ఈ నెల 31. వివరాలకు 8008500280, 9618775577 నంబరులో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు.

ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు VSP2 అని స్పేస్ ఇచ్చి మీ పూర్తి పేరు టైప్‌చేసి 56263579 కు SMS చేయండి. ఉదా: VSP2 B.SRINIVAS

విజయనగరంలో సెప్టెంబరు 10న వెలమ వధూవరుల వివాహ పరిచయ వేదిక

వెలమ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ విజయనగరంలో సెప్టెంబరు 10న పరిచయ వేదిక నిర్వహిస్తోంది.

వేదిక : హోటల్ మయూర, ట్యాంక్‌బండ్ రోడ్, ఆర్.టి.సి. కాంప్లెక్స్ దగ్గర, విజయనగరం.

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇస్తారు.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నెంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల బహుమతి కూపన్ అందజేస్తారు.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుం రూ॥ 1900/-

రిజిస్ట్రేషన్‌కు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఆర్.కె. ప్లాజా, 1వ అంతస్తు, మయూరి జంక్షన్, విజయనగరం. ఫోన్స్ : 7993194026, 8008550133, విశాఖపట్నం : 8008550215, రాజమహేంద్రవరం : 8008551135, కాకినాడ : 8008550135, శ్రీకాకుళం : 8008550133.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు సమాచారం కోరు వారికి నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 95; డ్రెస్డ్: 160; స్కిన్‌లెస్: 170; వెన్‌కాబ్: లైవ్: 96; డ్రెస్డ్: 134; స్కిన్‌లెస్: 156, సుగుణ: లైవ్ 97; డ్రెస్డ్: 141; స్కిన్‌లెస్: 165.

బంగారం, డబ్బులు తీసుకొని మోసగించారు

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: తనకు పైస్థాయిలో మంచి పలుకుబడి ఉందని కంప్యూటర్ ప్రాజెక్టు వర్కు ఇప్పిస్తానని రూ.22.90లక్షలు, అదేవిధంగా బంగారానికి రెట్టింపు బంగారం తీసుకొస్తానని చేతబడి పేరుతో 64 తులాల బంగారం ఆభరణాలు పట్టుకొని వెళ్లిపోయాడని విజయనగరం పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలు ఎస్పీ జి.పాలరాజుకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం ఎస్పీ తన కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి పలు ఫిర్యాదులు స్వీకరించారు. మహిళలు చేసిన దానిపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని డీఎస్పీ ఏవీ రమణకు ఆదేశించారు. తన భర్త ద్వారా వారసత్వంగా సంక్రమించిన ఇంటిని తన పేరు మీద రాయాలని కుమారుడు హింసిస్తున్నాడని విజయనగరం పట్టణానికి చెందిన పద్మావతి అనే మహిళ ఫిర్యాదు చేశారు. తన భర్త కూలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అయితే తన అత్త, ఆడపడుచు భర్త సంపాదించిన ఆస్తిలో వాటా ఇవ్వాలని వేధిస్తున్నారని న్యాయం చేయాలని డెంకాడ మండలానికి చెందిన సరోజిని అనే మహిళ ఫిర్యాదు చేశారు. ఆయా ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ తక్షణమే చర్యలు తీసుకొని నివేదిక అందజేయాలని ఆయా స్టేషన్ల అధికారులకు ఆదేశించారు. ఈ గ్రీవెన్స్‌లో సీఐ రఘు శ్రీనివాస్ పాల్గొన్నారు.



వృద్ధుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ పాలరాజు

వేధింపులే చంపేశాయా?

అనుమానాస్పదంగా వివాహిత మృతి

గదబవలస(దత్తిరాజేరు), న్యూస్‌టుడే: ఏమైందో ఏమో తెలియదుగాని పెళ్లయిన రెండేళ్లకే ఒక వివాహిత బెజవాడ వెంకటలక్ష్మి (29) మృతదేహమై కనిపించిన సంఘటన దత్తిరాజేరు మండలం గదబవలస గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఎవరైనా చంపేశారా..? లేక, భర్త వేధింపులు తాళలేక తానే ఆత్మహత్య చేసుకుందో తెలియదని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి పెదమానాపురం ఎస్సై కె.నాయుడు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. దత్తిరాజేరు మండలంలోని చినచామలాపల్లి పంచాయతీ గదబవలస గ్రామానికి చెందిన గురునాయుడు ఆటో నడుపుతుంటారు. ఈయనకు ఇదే మండలం దత్తి గ్రామానికి చెందిన దన్నాన పైడితల్లి కుమార్తె వెంకటలక్ష్మితో రెండేళ్ల కిందట వివాహమైంది. గురునాయుడు తరచూ అదనపు కట్నం తీసుకురమ్మని ఆమెను వేధించేవాడు. భర్త ఒత్తిడి మేరకు ఆమె ఇటీవలే కన్నవారి ఇంటి నుంచి కొంత నగదు కూడా తీసుకెళ్లి ఇచ్చింది. అయినా ఆయన వేధించడం మానలేదు. తాజాగా ఆమె వరినాట్లు వేసేందుకు వెళ్తుండేది. సోమవారం ఉదయం కూడా పొలం పనికి పిలిచేందుకు పక్కింటి మహిళ మండల సత్యవతి ఆమె ఇంటికి వెళ్లి తలుపు తట్టింది. గురునాయుడు తలుపు తీసేసరికి వేలాడుతున్న వెంకటలక్ష్మి మృతదేహాన్ని చూసి కేకలు వేసింది. ఇదేంటని గురునాయుడుని స్థానికులు అడగ్గా ఆమె ఎప్పుడు చనిపోయిందో తనకు తెలియదని, తానూ ఇప్పుడే నిద్ర లేచానని సమాధానమిచ్చాడు. ఈమేరకు వెంకటలక్ష్మి తండ్రి పెదమానాపురం పోలీసులకు సమాచారం ఫిర్యాదు చేశారు. అందులో గురునాయుడుకు వివాహేతర సంబంధాలు కూడా ఉన్నట్టు పేర్కొన్నారు. వెంకటలక్ష్మికి ఏడాది వయస్సు గల కుమారుడు ఉన్నాడు. ఎస్సై కె.నాయుడు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బొబ్బిలి డీఎస్పీ సౌమ్యలత, తహసీల్దారు కల్పవల్లి అక్కడికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. ఎస్సై నాయుడు కేసు నమోదు చేశారు. వెంకటలక్ష్మి తండ్రి ఫిర్యాదు మేరకు గురునాయుడును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని ఆయన చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పారు.



వెంకటలక్ష్మి మృతదేహం

ఆత్మహత్యా.. హత్యా..? వెంకటలక్ష్మి మృతి అనుమానాస్పదంగా మారింది. మృతి జరిగిన తీరును చూసి ఆమె ఆత్మహత్య చేసుకుందా లేదా ఎవరరైనా హత్య చేసి ఉంటారా అని పోలీసులు, బాధిత కుటుంబీకులు అనుమానిస్తున్నారు. ఆమె నివశిస్తున్న ఇంట్లో రెండు గదులు ఉన్నాయి. ఆదివారం రాత్రి లోపలి గదిలో ఆమె నిద్రించింది. గురునాయుడు ప్రవేశ ద్వారం ఉన్న గదిలో నిద్రించాడు. లోపలి గదిలోనే కొక్కేనికి వెంకటలక్ష్మి మృతదేహం వేలాడుతూ ఉంది. ఆ కొక్కెం వెంకలక్ష్మికి అందనంత ఎత్తులో ఉందని పోలీసులు తెలిపారు. ఉరి పోసుకొని ప్రాణం పోయిన సమయంలో ఎవరైనా గట్టిగా అరుస్తారని, పక్క గదిలోనే నిద్రిస్తున్న గురునాయుడుకి వినబడకపోవడమేమిటని అనుమానిస్తున్నారు. అంతేగాక వెంకటలక్ష్మి ఇంటికి సత్యవతి వెళ్లిన సమయం ఉదయం ఆరు గంటలైతే, గురునాయుడు ఉదయం 5.30 గంటలకే ఎవరికో ఫోన్ చేసినట్టు ఉందని ఎస్సై అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పరిశీలిస్తే ఉరిపోసుకున్న లక్షణాలు ఉన్నాయని, అయితే వెంకటలక్ష్మే ఆత్మహత్య చేసుకుందా? లేదా ఎవరైనా చంపేసి ఉరేసుకున్నట్టు చూపించారా అన్న అనుమానాన్ని పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక అందిన తరువాత దీనిపై స్పష్టత వస్తుందని ఎస్సై తెలిపారు.

రైలు కింద పడి యువకుని ఆత్మహత్య

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణంలోని రెల్లివీధికి చెందిన యువకుడు కె.ప్రసాద్ (29) సోమవారం ఉదయం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక పంచాయతీలో ఇతను స్వీపరుగా పనిచేస్తున్నాడు. కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. కొద్ది రోజుల కిందట పచ్చకామెర్లు సోకడంతో తాగడం మానేశారు. ఆదివారం మళ్లీ మద్యం సేవించి అలజడి సృష్టించినట్లు స్థానికులు చెబుతున్నారు. సోమవారం ఉదయం ఏమైందో ఏమోగాని స్థానిక రైల్వే స్టేషనులో విశాఖపట్నం-గుణుపూరు పాసింజరు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. తల, శరీర భాగం వేరై అక్కడే మృతి చెందాడు.

శృంగవరపుకోట

ఇళ్ల స్థలాలకు 3,501 దరఖాస్తులు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ఇళ్ల స్థలాలకు 3,501 దరఖాస్తులు వచ్చినట్లు ఉప తహసీల్దారు అప్పలనాయుడు సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈనెల 26న 2,484 దరఖాస్తులు రాగా సోమవారం ఒక్కరోజే 1,017 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈనెల 31 వరకు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయవచ్చని తహసీల్దారు కోరాడ శ్రీనివాసరావు చెప్పారు.

104 వైద్య సమాచారం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో మంగళవారం 104 వైద్య సేవలు లభిస్తాయి. కొట్టాం, జామి, కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని సీతారాంపురం, మామిడిపల్లి, విజినిగిరి, కంటకాపల్లి, కాటకాపల్లి గ్రామాల్లో వైద్య సిబ్బంది వైద్య సేవలందిస్తారు.

అంతా బయోమెట్రిక్

● 23 దుకాణాల్లో ఈపాస్ యంత్రాలు ● రైతుకు సరైన ధరకు ఎరువులు విక్రయం



డీలర్లకు అవగాహన సదస్సు

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్ నుంచి ఎరువులను బయోమెట్రిక్ విధానం ద్వారా విక్రయించాల్సి ఉంది. దీనిపై పూర్తి స్థాయిలో రైతులకు అవగాహన లేక పోయినప్పటికీ మేలు జరుగుతుందనే విషయం తెలుసుకొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు(పీఏసీఎస్), ప్రయివేటు డీలర్లు కూడా ఈ-పాస్ మిషన్(యంత్రం) ద్వారానే విక్రయాలు నిర్వహించాలి. ఇందుకు సంబంధించి ప్రతి మండలంలో ఉన్న డీలర్లకు, పీఏసీఎస్‌లకు ఈ-పాస్ యంత్రాలు ఇవ్వడమైంది, రైతు ఆధార్ కార్డు సంఖ్యను ఈ-పాస్ యంత్రంలో నమోదు చేశారు. దీంతో సంబంధిత రైతులకు కావాల్సిన ఎరువులకు రాయితీ, ఎంఆర్‌పీ ఖరీదు, రైతు చెల్లించాల్సిన మొత్తం ఈ-పాస్ యంత్రంలో మొత్తం సమాచారం వచ్చేస్తోంది.

★ మండలంలోని చామలాపల్లి పంచాయతీ కొత్తకోట గ్రామానికి చెందిన **రావాడ అప్పలనాయుడుకు** తొమ్మిది ఎకరాలుంది. ఈ ఏడాది యంత్రం ద్వారా వరి నాట్లు వేశారు. కొత్త పద్ధతి అవలంబించిన ఆయనకు ప్రభుత్వపరంగా కందులు, బయోఫెర్టిలైజర్లు ఉచితంగా ఇచ్చి ప్రోత్సహించారు. బయోమెట్రిక్ విధానంపై వ్యవసాయాధికారులు, డీలరు అవగాహన కల్గించడం వల్ల ఇది మంచి పద్ధతనే అభిప్రాయం వ్యక్తం చేశారు.



★ ధర్మవరం గ్రామానికి చెందిన **పెంట సూర్యారావు** మూడు ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నారు. ఈ-పాస్ యంత్రంపై పూర్తిగా అవగాహన లేదన్నారు. అవసరమైన ఎరువులు ప్రభుత్వం ఇస్తున్న రాయితీపై లభిస్తాయని, ఎరువుల కొనుగోలు విషయంలో డీలరు మోసం చేసేందుకు అవకాశం ఉండదని అధికారులు చెబుతుండటంతో సక్రమంగా అమలైతే మంచిదనే అభిప్రాయం వ్యక్తం చేశారు.





ఎక్కువ ధరకు అమ్మలేరు: ఈ-పాస్ యంత్రం ద్వారా ఎరువులు విక్రయం వల్ల ఎక్కువ ధరకు అమ్మే అవకాశం లేదు. ఈ-పాస్ యంత్రంలో నమోదైన ఎరువులకు మాత్రమే ప్రభుత్వం డీలరుకు రాయితీ ఇస్తోంది. దీంతో ప్రభుత్వానికి చాలా వరకు ఆదా అవుతోంది. యూరియా, డీఏపీ, సూపర్, పొటాస్ ఎరువులకు ప్రభుత్వ రాయితీ లభిస్తోంది. –చుక్క నీలవేణి, వ్యవసాయాధికారిణి, ఎస్.కోట



సరకు నిల్వ చేసేందుకు వీల్లేదు: ఈ-పాస్ యంత్రాలు రావడంతో డీలర్లు అవినీతికి పాల్పడేందుకు అవకాశం లేదు. రైతు ఆధార్ సంఖ్య ఈ-పాస్ యంత్రంలో అనుసంధానం అవుతోంది. దీంతో రైతుకు అవసరమైన ఎరువులు ఎంత కావాలో అనే సమాచారం పూర్తిగా యంత్రం ద్వారా తెలుస్తోంది. అవసరానికి మించి వాడేందుకు వీలుండదు. నియోజకవర్గ పరిధిలో 23 ఎరువుల దుకాణాలున్నాయి. కొత్తవలస, లక్కవరపుకోట మండలాలకు మినహా మిగిలిన మూడు ఎస్.కోట, జామి, వేపాడ మండలాలకు చెందిన డీలర్లకు ఈ-పాస్ యంత్రాలు ఇవ్వడమైంది. వచ్చే ఏడాది నుంచి వెబ్‌ల్యాండు ఆధారంగా ఎరువుల పంపిణీ ఉంటుంది. ప్రతి రైతు తమ పొలాలకు సంబంధించి ఆన్‌లైను చేసుకోవాలి. –కె.మహారాజన్, వ్యవసాయ సహాయ సంచాలకులు, కొత్తవలస



విజయ్‌గౌతమ్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న కొత్తవలస మేజిస్ట్రేట్ ప్రదీప

బాధ్యతలు స్వీకరించిన మేజిస్ట్రేట్ ప్రదీప

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : శృంగవరపుకోట కోర్టు మేజిస్ట్రేట్‌గా విధుల నుంచి వైదొలిగిన డి.విజయ్‌గౌతమ్‌కు సోమవారం సాయంత్రం స్థానిక బార్ అసోసియేషన్ ఘనంగా వీడ్కోలు పలికింది. ఆయన మేజిస్ట్రేట్ పదవికి రాజీనామా చేశారు. దీంతో సోమవారం విధుల నుంచి వైదొలిగారు. ఆయన నుంచి కొత్తవలస మేజిస్ట్రేట్ ప్రదీప బాధ్యతలు స్వీకరించారు. స్థానిక బార్ అసోసియేషన్ ఘనంగా వీడ్కోలు పలికింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.టి.వి.దాసు, కార్యదర్శి జి.ప్రకాష్, సీనియర్ న్యాయవాదులు మండా కామేశ్వర్రావు, టి.టి.వి.రమణాజీ, టి.వి.ఎస్.సన్యాసిరావు, దుర్గాప్రసాద్, జి.సూరిదేముడు, సబ్బవరపు త్రినాథ, రామారావు, త్రిమూర్తులు, తదితరులు మేజిస్ట్రేట్ విజయ్ గౌతమ్‌కు సత్కారం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

వ్యక్తిత్వ వికాసంపై సదస్సు



సెమినార్‌లో ప్రసంగిస్తున్న సయ్యద్‌నూర్ మహ్మద్ సాకిర్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : ఎస్.కోట పట్టణంలో శ్రీవివేకానంద కళాశాలలో సోమవారం ఉదయం వ్యక్తిత్వ వికాసంపై సదస్సు నిర్వహించారు. సయ్యద్‌నూర్ అహ్మద్ సాకిర్ విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం అభివద్ధిపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జ్ఞాపకశక్తిని పెంచుకోవడం తద్వారా చదువులో మెలకువలు నేర్చుకొని ఉన్నతస్థానాలు చేరుకోవచ్చన్నారు. కళాశాల కరస్పాండెంటు సీహెచ్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణ ద్వారా సాకిర్ చెప్పిన విషయాలను నేర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.భాస్కర్రావు, అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్షిక వ్యాపార ప్రణాళిక ఆమోదం



వార్షిక మహాజన సభలో మాట్లాడుతున్న అధ్యక్షుడు మరియదాసు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : ప్రభుత్వం నిత్యావసర వస్తువుల పంపిణీ కేంద్రాల ద్వారా బియ్యంతో పాటు విలేజ్ మాల్స్ పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న నిర్ణీత సరుకుల సంఖ్యను పెంచాలని, ముఖ్యంగా కిరోసిన్, పంచదార వినియోగదారులకు అందేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతూ మహాజన సభ తీర్మానించింది. ఎస్.కోట పట్టణంలో వినియోగదారుల సహకార సంఘం సంవత్సర వార్షిక మహాజన సభ సోమవారం ఉదయం సంఘం అధ్యక్షులు మోపాడ మరియదాసు అధ్యక్షతన నిర్వహించారు. గత ఆరునెలల్లో జరిగిన వ్యాపార లావాదేవీల ద్వారా రూ.62 వేల ఆదాయం ఆర్జించిందన్నారు. గతంలో సుమారు రూ.10 లక్షలకు పైగా నష్టాన్ని పూరించడానికి అవకాశాలను మహాజన సభ పరిశీలించింది. బోర్డు డైరక్టర్లు ఆడారి అప్పారావు, ఉపాధ్యక్షులు పప్పు సన్యాశి, కార్యదర్శి చిప్పాడ వెంకటలక్ష్మి, డైరక్టరు సనివాడ అప్పలనాయుడు, కొత్తపల్లి సత్యనారాయణ, మునగపాక నారాయణరావు, అంబటి రాంబాబు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెల్లింపు



వల్లంపూడిలో బీమా సొమ్ము అందిస్తున్న సర్పంచి తాతారావు

వల్లంపూడి(వేపాడ), న్యూస్‌టుడే: మండల కేంద్రానికి సమీపంలోని వల్లంపూడి గ్రామంలో మృతి చెందిన నిరుజోగి అప్పలనాయుడు(31) కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా సొమ్మును సర్పంచి శానాపతి తాతారావు చేతుల మీదుగా సోమవారం అందించారు. సర్పంచి మాట్లాడుతూ బీపీఎల్ కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఈ పథకం ఆర్థిక ఆసరాగా నిలుస్తుందన్నారు. ముందుగా దహన సంస్కారాల నిమిత్తం రూ. 5000 నగదు రూపంలో ఆయన భార్య చిన్నమ్మలుకు అందించారు. మిగిలిన సొమ్మును నామినీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ తెలిపారు. వెలుగు సీసీ బి.అప్పలనాయుడు, బీమా మిత్ర లక్ష్మి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం



సన్మానం పొందుతున్న బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయ బృందం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: లక్కవరపుకోట ఉన్నత పాఠశాలలో పని చేసి వివిధ పాఠశాలలకు బదిలీపై వెళ్లిన 15 మంది ఉపాధ్యాయులకు లక్కవరపుకోట ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు సీహెచ్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పని చిత్తశుద్ధితో చేయడం వల్ల తప్పక ఫలితాలు కనిపిస్తాయన్నారు. విద్యాబోధన, మెలకువలతో విద్యార్థులకు బోధించడం వల్ల విద్యాప్రగతి వికసిస్తుందని చెప్పారు. ఫలితాల వల్ల పాఠశాలపై నమ్మకం కలుగుతుందని చెప్పారు. కొత్తగా ఇక్కడకు వచ్చిన ఉపాధ్యాయులు ఉత్తమ బోధనలతో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. సన్మానం అందుకున్న ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ ఈ పాఠశాలకు రుణం తీర్చుకోవాలని ఇందుకు అనుగుణంగా పాఠశాలలో ఉన్న విద్యార్థులు సుమారు 500 మందికి ఆటస్థలంలో కూర్చోవడానికి వీలుగా (జంబుకానా) పరదాలు, విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రి వితరణగా అందజేస్తామన్నారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులకు బహుమతులు అందించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

రామస్వామిపేట(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని రామస్వామిపేట ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు జి.కన్నంనాయుడుకు గ్రామపెద్దలు సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు దాడ్రాజు మాట్లాడుతూ పాఠశాలలో 15 మందితో ఉన్న విద్యార్థుల సంఖ్యను 40కు పెంచడం జరిగిందన్నారు. గ్రామ పెద్దల సహకారంతో కన్నంనాయుడు ప్రోత్సాహంతో పాఠశాల చిన్నారులను రెసిడెన్షియల్, నవోదయ తదితర పరీక్షలకు పంపించడం జరిగిందన్నారు. గ్రామ మాజీ సర్పంచి గొలగాని కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు వడ్లమాని శర్మ, రాజు మాష్టారు తదితరులు సన్మానకర్త సేవలను కొనియాడారు. దుశ్శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు.



రామస్వామిపేటలో సన్మాన సభలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు దాడ్రాజు

చెరకు చెల్లింపులకు వారసత్వ ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలి

భీమసింగిషుగర్సు(జామి), న్యూస్‌టుడే: భీమసింగి సహకార చక్కెర కర్మాగారంలో ఆధునికీకరణకు రైతు వద్ద టన్నుకు రూ.50లు వసూలు చేసిన సొమ్ము, తిరిగి అన్నదాతలకు యాజమాన్యం చేస్తున్న చెల్లింపుల్లో కొంత నగదు యాజమాన్యం వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడం వల్ల ఉండిపోయినట్లు కర్మాగార ఎం.డి. డి.నారాయణరావు సోమవారం తెలిపారు. ఎక్కువగా చనిపోయిన రైతులు పేరున 1000రు.లు, రూ.1500 రు.లు కర్మాగార యాజమాన్యం వద్ద ఉండిపోయినట్లు తెలిపారు. దీనికి కారణం ఈ నగదును సంబంధిత రైతు కుటుంబానికి చెందిన వారసులు ఎటువంటి వారసత్వ ధ్రువీకరణ పత్రాలు తీసుకురాకపోవడమేనని చెప్పారు. ఇప్పటికైనా రైతు కుటుంబాలు ధ్రువీకరణ పత్రంతో పాటు వారసుల బ్యాంకు ఖాతా నెంబరు సంబంధిత క్షేత్ర సిబ్బందికి అందజేయాలని కోరారు. యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

శృంగవరపుకోట

కూరగాయల ధరలు

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్.కోట బజారులో సోమవారం కూరగాయల ధరలిలా ఉన్నాయి.(కిలోరూ.లలో) టమాట (సంకర): 70, టమాటా (దేశవాళి): 70, క్యారెట్: 30, అరటి(3): 20, కాకర: 25, బెండ: 30, వంగ(తెలుపు): 35, వంగ(నలుపు): 35, క్యాబేజీ: 30, దొండ: 30, బంగాళదుంప: 20, ఉల్లి (చిన్నవి): 30, పచ్చిమిర్చి: 40

నంద్యాలలో గెలుపుతో తెదేపా సంబరాలు



బాణసంచా వెలిగించి నంద్యాల గెలుపు సంబరాలు జరుపుకొంటున్న రాష్ట్రతెలుగు మహిళా అధ్యక్షురాలు హైమావతి, ఎంపీపీ, తదితర నేతలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంతో అభివృద్ధికి ప్రజలు పెద్దపీట వేశారని తెలుస్తోందని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు శోభా హైమావతి అన్నారు. సోమవారం స్థానిక నాయకులతో కలసి నంద్యాల ఓట్లు లెక్కింపు ప్రక్రియను టీవీల్లో తిలకించారు. గెలుపు ఖాయం అయ్యాక స్థానిక ఆకుల డిపో వద్ద విశాఖ-అరకు రోడ్డుపైకి వచ్చి గెలుపు సంబరాలు చేసుకొన్నారు. బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ సందడి చేశారు. జగన్ ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలన్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడటం మాని చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతున్నారన్న విషయాన్ని గ్రహిస్తే మంచిదన్నారు. కాకినాడ పురపాలక ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయన్నారు. ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పీటీసీ సభ్యురాలు సుకురు రామలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు నానిగిరి రమణాజీ, సర్పంచి అంబటి లక్ష్మి, తలారి సర్పంచి ఆర్.భవానీ, పట్టణ పార్టీ అధ్యక్షులు బుగల వేంకటేశ్వర్రావు, సీనియర్ నాయకుడు కె.మల్లేశ్వర్రావు పాల్గొన్నారు.

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: పరిపాలన అంటే ఫ్యాక్షనిజం సిద్ధాంతాలు కాదని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం, రాష్ట్ర ప్రగతిగా గుర్తించాలని అందుకు అనుకూలమైన వ్యక్తి పరిపాలనదక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని గుర్తించి నంద్యాల ప్రజలు తెదేపాకు విజయాన్ని సొంతం చేశారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. కాకినాడలో ఉన్న ఆమె 'న్యూస్‌టుడే'తో చరవాణిలో మాట్లాడారు. నంద్యాల విజయం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. నంద్యాల ఉప ఎన్నికలలో తెదేపా ఘన విజయం సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్ల ప్రజా విశ్వాసం తెలియజేస్తుందని అన్నారు. కాకినాడ ఎన్నికలలో ఇదే తీరులో ఓటర్లు తెదేపాకు ఘన విజయం ఇస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రగతికి అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆమె చెప్పారు. కాకినాడలో ఓటర్ల తీర్పు తెదేపాకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

లగుడు హర్షం: నంద్యాలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం పట్ల సీనియర్ తెలుగుదేశం నాయకుడు జిల్లాపరిషత్తు మాజీ అధ్యక్షుడు లగుడు సింహాద్రి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథంపట్టారని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు బండారు పెదబాబు, ఎంపీపీ పి.అప్పయ్యమ్మ, మాజీ ఎంపీపీ వి.రామావతారం మండల తెలుగుదేశం నాయకులు, కొత్తలి సూర్యారావు, ఎన్నింటి అప్పలరాజు, పి.స్వామినాయుడు, మండల తెలుగుమహిళ కొట్యాడ రమణమ్మ, వర్రి రమణ, కె.రాధాకృష్ణ, జామి సర్పంచి ఐ.వి. త్రివేణి, జామి పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు కొత్తలి స్వామినాయుడు తెదేపా ఎంపీటీసి సభ్యులు, సర్పంచులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న లలితకుమారి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: నంద్యాలలో తెదేపా ఘన విజయం సాధించడం పట్ల లక్కవరపుకోటలో తెదేపా నాయకులు మిఠాయిలు పంచుకుని పండగ చేసుకున్నారు. ఎస్.కోట నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త కేబీఏ రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులందరూ సమావేశమయ్యారు. నంద్యాలలో తెదేపా విజయం పట్ల ఆనందం వ్యక్తం చేసుకుని ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు. రాష్ట్ర ప్రగతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి పట్ల ప్రజలు విశ్వాసంతో మెలగుతున్నారని దీనికి నంద్యాల విజయం ఒక నిదర్శనమని చెప్పుకొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త కేబీఏ రామ్‌ప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, ఎల్.కోట, కొత్తవలస మండల తెదేపా అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయుడు, కోళ్ల శ్రీను, పలువురు తెదేపా నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షనేత ఫ్యాక్షనిస్టు అనే విషయం ప్రజలు తెలుసుకుని తెదేపాకు పట్టం కట్టారని చెప్పారు. జగన్ వస్తే రాష్ట్ర ప్రగతి కుంటుపడుతుందనే ఆలోచన ప్రజలకు వచ్చిందని చెప్పారు. తెదేపా నాయకులందరూ విజయసూచికలు చూపుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల తెదేపా నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తవలస, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి విజయం పట్ల ఆ పార్టీ శ్రేణులు అమితానందానికి గురి అయ్యాయి. కొత్తవలసలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కోళ్ల వెంటకరమణ(శ్రీను) కేక్ కోసి అందరికీ తినిపించారు. ఆయనకు తెలుగు యువత మండల శాఖ అధ్యక్షులు రమేష్ కేకు తినిపించారు. ఈ కార్యక్రమంలో దెందేరు, కాటకాపల్లి పంచాయతీ సర్పంచులు విరోతు శివాజీ, ఆర్.పి.నాయుడు, పార్టీ నాయకులు గొంప దుర్గాఉమేష్, రమణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. రాజపాత్రునిపాలెంలో ఆ పార్టీ శ్రేణులు నంద్యాల విజయంపై విజయోత్సాహం నిర్వహించారు. నంద్యాలలో తెదేపా విజయం వైకాపాకు చెంపపెట్టుగా తెదేపా మండల శాఖ అధ్యక్షులు వెంకటరమణ వ్యాఖ్యానించారు.

వేపాడ, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల విజయం 2019 లో జరగబోయే సాధారణ ఎన్నికల ఫలితాలకు చిహ్నమని వేపాడ మండలాధ్యక్షురాలు దాసరి లక్ష్మి సోమవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎమ్పీడీఓ కార్యాలయంలో మండల తెదేపా అధ్యక్షుడు శానాపతి తాతారావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాకినాడ ఉప ఎన్నికల్లో కూడా తెదేపానే విజయ బావుటా ఎగురవేస్తుందని జోస్యం చెప్పారు. ఎన్నికల ప్రచారంలో జగన్ వాడే పదజాలానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా తెదేపా అధ్యక్షురాలు గుమ్మిడి భారతి, బోజంకి మహేష్, కొప్పలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జామి, న్యూస్‌టుడే: నంద్యాల్లో తెలుగుదేశం అభ్యర్థి భూమా భారీ మెజార్టితో గెలవడంతో మండల తెలుగుదేశంపార్టీ సంబరాలు చేసుకొంది. ఉదయం నుంచి తెదేపా అభ్యర్థి మెజార్టీతో ఉండటంతో పార్టీ కార్యకర్తలు ఆనందానికి అవధులు లేవు. తెలుగుదేశం నాయకులు రెడ్డి పైడిబాబు, ధనియాల పైడిరాజు శాసనాపల్లి సర్పంచి ఆకిరి పైడారావు పలువురు తెలుగుదేశం కార్యకర్తలు జామి మెయిన్ రోడ్డులోకి వచ్చి సంబరాలు జరుపుకొన్నారు. జై తెలుగుదేశం, జై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మందుగుండు సామగ్రి కాల్చారు. చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని వీరు సంతోషం వ్యక్తం చేసి మిఠాయిలు పంచారు.



విజయసంకేతం చూపుతున్న తెలుగుదేశం నాయకులు



వినాయక ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేస్తున్న విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత, జడ్పీ అధ్యక్షురాలు డాక్టరు స్వాతిరాణి, తదితరులు

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పూజలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : ఎస్.కోట పట్టణంలో ఆకులడిపో వద్ద ఏర్పాటు చేసిన శ్రీనవగణేష్ నవరాత్రి ఉత్సవాలను సోమవారం సాయంత్రం విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత సందర్శించారు. జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ డాక్టరు స్వాతిరాణితో కలసి ఆమె వినాయకుడ్ని దర్శించుకున్నారు. ఆమెకు నిర్వాహకులు రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు శోభా హైమావతి స్వాగతం పలికారు. ఈసందర్భంగా సంస్కృత పండితుడు విన్నకోట భాస్కరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులను అభినందించారు. ఈసమయంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీపీ వెంకన్న, జడ్పీటీసీ సభ్యురాలు సుకురు రామలక్ష్మి, ఉపాధ్యక్షులు రమణాజీ, సర్పంచి అంబటి లక్ష్మి, కొత్తవలస మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ సావిత్రమ్మ, తదితరులున్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

మంగళపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: మండలంలో పాడి రైతులంతా వారి వద్ద ఉన్న పశువులు అన్నింటికి విధిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకుని పశు సంపదను కాపాడుకోవాలని కొత్తవలస తాత్కాలిక మండలాధ్యక్షులు పి.రాజన్న సూచించారు. సోమవారం నుంచి సెప్టెంబరు 25వ తేదీ వరకు మండలంలో రాష్ట్రీయ కృషీ వికాస్ యోజన కింద పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టీకాలు కార్యక్రమాన్ని మంగళపాలెంలో ఆయన ప్రారంభించారు. నూరుశాతం పశువులకు ఈ టీకాలు వేసే లక్ష్యంతో మండలంలో మూడు బృందాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

268 ఇళ్లు మంజూరు

వేపాడ, న్యూస్‌టుడే: శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చొరవతో మండలానికి 268 ఇళ్లు మంజూరయ్యాయని తెదేపా మండలాధ్యక్షుడు శానాపతి తాతారావు సోమవారం తెలిపారు. ఆకులసీతంపేట 16, ఆతవ 15, చినగుడిపాల 15, గుడివాడ 20, పెదకృష్ణరాజపురం 16, వావిలపాడు 7, వీలుపర్తి 6, బానాది 42, బల్లంకి 4, కుంపల్లి 26, కృష్ణారాయుడుపేట 15, కరకవలస 15, జాకేరు 16, ఓబలయ్యపాలెం 15, ముకుందపురం 17 ఇళ్లు మొదటి విడతలో మంజూరయినట్లు చెప్పారు. మైనార్టీ కోటాలో బొద్దాం 9, వల్లంపూడి 3, కుంపల్లి 2, వావిలపాడు 2 ఇళ్లకు అనుమతులు లభించినట్లు చెప్పారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి

వేపాడ, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తల సమస్యలు తక్షణమే పరిష్కరించాలంటూ సీఐటీయూ జిల్లా కార్యదర్శి చల్లా జగన్ సోమవారం డిమాండు చేశారు. నెలకు రూ. 6000 వేతనం ఇవ్వాలన్నారు. పారితోషిక, గౌరవ వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలన్నారు. పని భద్రత, ప్రమాద బీమా తదితర సౌకర్యాలు సమకూర్చాలని చెప్పారు. పీహెచ్‌సీలలో మంచినీరు, మరుగుదొడ్లు, సమావేశ మందిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అర్హులైన ఆశాలను ఎ.ఎన్.ఎం. లుగా నియమించాలని డిమాండు చేశారు. న్యాయమైన వారి కోరికలు తీర్చకపోతే సెప్టెంబరు 5న పీహెచ్‌సీల ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. 6న నోటికి నల్ల బ్యాడ్జీలతో తహసీల్దారు కార్యాలయాల ఎదుట బైఠాయిస్తామన్నారు. 7న డివిజను కేంద్రాలలో రాస్తారోకోలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశాలు పాల్గొన్నారు.



వేపాడలో నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



వ్యాయామ ఉపాధ్యాయినితో విద్యార్థినులు

కొత్తవలస, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కొత్తవలసలోని కేజీబీవీ నుంచి నలుగురు విద్యార్థినులు జిల్లా జట్టుకు ఎంపిక అయినట్లు ఈ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు కె.రామలక్ష్మి సోమవారం విలేకరులకు తెలిపారు. ఈనెల 24న విజయనగరంలో స్కూల్‌గేమ్స్ నిర్వహించిన ఎంపికకు హాజరైన పాఠశాల విద్యార్థినుల్లో 17 సంవత్సరాల విభాగంలో బి.పవిత్ర, బి.నందిని, కె.నళిని, కృప ఎంపిక అయ్యారని వివరించారు. 14 సంవత్సరాల విభాగంలో కృప జిల్లా ఫుట్‌బాల్ జట్టులో స్థానం దక్కించుకుందని వెల్లడించారు. ఈనెల 26న నిర్వహించిన హాకీ జట్టు ఎంపికలో 14 సంవత్సరాల విభాగంలో డి.కుమారి, డి.హరికుమారి, పవిత్ర జిల్లా జట్టుకు ఎంపిక అయ్యారని వివరించారు. రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు తరపున ఎంపికైన వారిని పాఠశాల ప్రత్యేక అధికారిణి బి.ప్రవీణ అభినందించారు.

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న పీఆర్టీయూ నాయకులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : సెప్టెంబరు 1న విజయవాడలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న నిర్వహించే మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని పీఆర్టీయూ మండలశాఖ పిలుపునిచ్చింది. సోమవారం మండలంలో సీపీఎస్ ఉద్యోగులు పీఆర్టీయూ మండలశాఖ సమావేశమయ్యారు. మండలశాఖ అధ్యక్షులు జి.సూరిబాబు మాట్లాడుతూ లోపభూయిష్టమైన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయడానికి ఇదే సరైన సమయమన్నారు. ఈ ఉద్యమానికి సంఘాలకు అతీతంగా అందరు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఏకమై పెద్దఎత్తున మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకురావాలని పీఆర్టీయూ మండలశాఖ తరపున పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మార్సీలో జరిగిన సమావేశంలో సంఘం నేతలు సీహెచ్.మధుమోహన్, రంధి అప్పారావు, తమటపు అప్పారావు, బి.సత్యారావు, మహేష్, కోటారావు, సీతారాం, రాజ్యలక్ష్మి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

EDUCATION

COACHING CENTRES

RRB IBPS- new Batch will start on Monday (28/8/17) Time: 9 to 12 noon. Surya Academy, VZM. 9949003295, 8309963619.

REAL ESTATE

2&3 BHK Flats & Plots for Sale. భోగాపురం ఎయిర్‌పోర్టుకు దగ్గరలోని పెద్దతాడివాడ, చింతలవలస, జమ్ముూనారాయణపురంలలో సెల్: 9704913367, 8919532521.

FLAT FOR SALE

Ready to Occupy with attractive Interior Deceration for sale at R&B Junction, VZM. Contact: 8099003133, 8522842797.

3BHK with Car Parking, North facing, 1220 Sft, 4th Floor, 401 Flat for Sale at Sai Balaji Residency, Srinivasa Nagar, Ring Road, VZM. 9441223861, 9441511986.

VZM పడాలపేట దగ్గర సూర్య లేఅవుట్‌లో 223 చ॥గ॥లు, చింతలవలస MVGR కాలేజ్ మెయిన్ రోడ్డుకి ఆనుకొని 333, 600 చ॥గ॥లు అమ్మకము. సంప్ర॥ 9000101042.

PLOT FOR SALE

పెదతాడివాడ మెర్సీమిషన్ స్కూల్ నుండి కి॥మీ॥ దూరంలో ఇండ్లస్థలంలు మరియు దుప్పాడ (అష్టలక్ష్మి గుడి దగ్గర) అన్ని సదుపాయాలతో ఇండ్ల స్థలంలు అమ్మకంనకు కలవు. సం॥ 9985376926.

VZM- VSP మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో MVGR కాలేజి, క్రికెట్ స్టేడియం ప్రక్కన వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయాలతో ఇండ్ల స్థలములు కలవు. Spot Reg. Con: 8978272779, 9441160231.

గుర్ల మండలంలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు ఇళ్ళ స్థలాలు అమ్మకమునకు కలవు. వాయిదాల పద్ధతి కలదు. డైరెక్ట్ ఓనర్ శ్రీవెంకటసాయి డెవలపర్స్. 9347734226, 9333469999.

విజయనగరం, రైల్వేస్టేషన్ ప్రక్కన, రైల్వే న్యూకాలనీ దగ్గరలో 150, 200 గజాలు ఇండ్ల స్థలములు అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్స్: 7702392889, 9110309746.

విజయనగరం టౌన్, సింగపూర్ సిటీ జగన్నాథనగర్‌లో ఉడా అప్రూవల్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 8897751115.

AGRIBUSINESS

మెట్ట ప్రాంత సేద్యానికి శక్తివంతంగా పనిచేసే కర్షక స్మార్ట్ గేర్ వీడర్ (డీజిల్ మినీ టిల్లర్) 50% ప్రభుత్వ సబ్సిడీపై పరిమిత ఫండ్స్ ఉండగానే మీ దగ్గర్లో ఉన్న ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులను వెంటనే సంప్ర: రత్నం ఇంజినీర్స్, RJY. 98491 42903, 98492 25736, 0883-2429161.

BUSINESS SERVICES

GST Rigistration, GST Return Filing. Income Tax Return Filing. Pan Card & Book keeping. Bank Loans చేయబడును. Ph: 9160261743.

BUSINESS OFFER

Puthra A&M Pvt Ltd కంపనీకి మీ ప్రాంతంలో ప్రాంఛైజీలు ఏర్పాటుకై Visit: www.mycashinon.com, Wanted సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ✆ 040-32507777/ 9394847777

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బాలాజీ ఎం॥ ప్రై॥ ✆ 95818 86892.

పేపర్& థర్మాకోల్ ప్లేట్స్, తయారు చేయు హైడ్రాలిక్ & ఆటోమెటిక్ మెషిన్లు ఆఫర్ రేట్లలో అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. అగ్రిమెంట్ కలదు. శ్రీ సాయిలక్ష్మీ, ✆ 79957 43512.

ప్లాస్టిక్ పరిశ్రమ- మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై॥ ✆ 95818 55164.

WANTED

కొత్తగా ప్రవేశపెట్టిన వాటర్ ప్యూరిఫైర్ ఎత్రిక్ లేప్- ఎయిర్ ప్యూరిఫైర్ సేల్ చేయుటకు అర్హత- కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఏజెంట్స్ కావలెను. ✆ 9866088374, 9505378005.

FOR SALE

విజయనగరం టౌన్‌లో మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న Slimmers & Beauty పార్లర్ ప్రాంఛైజ్ అమ్మకానికి కలదు. Perfect Point. Cell No: 9490749914, 08922-220068.

BUILDING & CONSTRUCTION

BOREWELLS

స్వాతి బోర్‌వెల్స్: 4 1/2, 6 1/2 బోర్లు వేయబడును. వివరాలకు సంప్రదించండి. ఎత్తుబ్రిడ్జి డౌన్, ఇందిరనగర్, వైజాగ్ రోడ్, విజయనగరం. సెల్: 9949326510, 7382023617.

EDUCATION

Job Oriented Courses in Fashion Design, Interior Design, Photography, Hair & Beauty. Limited Seats only. ✆ 9533795795 / 9505427061.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.



REAL ESTATE

FLAT FOR SALE

2 BHK Luxury Apartments ready to occupy 3, 4, 5 floors Car Parking 4 Lifts, 2 Generators, 103 Intercom Phones, 34 CC TVS at Pradeep Nagar, VZM. 9493707594.

VZMటౌన్ రామనారాయణ టెంపుల్ కోరుకొండ దరి ఆదిత్యవర్ధన్ ఎన్‌క్లేవ్ in KVR ఎస్టేట్స్‌లో 2 B/R ప్లాట్స్ అమ్మకానికి కలవు. (Lift, Bank Loan). Cont: 8331927229, 9989555828.

VZM పాల్‌నగర్‌లో Flat- 11 L, R&B దగ్గర 13 Sft 25 L, ప్రదీప్‌నగర్‌లో 1050 Sft 25L, RK Township Flat 18 L. Contact: 9553255677, 9032478463.

2 BHK & 3 BHK పూజ గది 900, 1100 Sft N/F నరసింహనగర్, తోటపాలెం, విజయనగరం. ప్లాట్లు అమ్మకమునకు కలవు. 8341740897.

HOUSE FOR SALE

House for Sale. 85 Sq. South facing, well comfortable House. Jagadamba Nagar, Pulbagh. Rate 25/- Lakhs. Cont: 8309491588, 7386159445.

VZM కొండకరకం గ్రామంలో R.K. Valleyలో Plot No: 229 ఫర్నిచర్‌తో అమ్మకమునకు కలదు. Cont: 7660811794, 9550214427.

LAND FOR SALE

VZMటౌన్‌కి 16 KM దూరంలో నెల్లిమర్ల (మం) పారశాం గ్రామం దగ్గర ఎ॥ 2.35 సెంట్లు భూమి తారురోడ్డు ఆనుకొని అమ్మకానికి కలదు. Cont: 9440106688.

PLOT FOR SALE

Plots for Sale at K.L.Puram, Vizianagaram. Suitable for Houses. Contact for more details Cell: 9989207347, 9676707060.

విజయనగరం, కలెక్టర్ ఆఫీసుకు అతి దగ్గరలో JNTU వద్ద LP నెం. కలిగిన సప్తగిరి DTCP లేఅవుట్ నందు Plot నెం. 251 & 255 S/F సైట్స్ అమ్మకం. 8897897477, 8790142450.

విజయనగరం గంటస్థంభంకు 3 కి॥మీ॥ సమీపంలో ఉడా అప్రూవ్డ్ Plots అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకు లోన్ కలదు. సంప్రదించండి: 09666622012.

విజయనగరంనందు పద్మావతిలో 218 Sq.yards స్థలం అమ్మకమునకు కలదు. Rs. 13500/- per Sq.yard. Con: 8886336699.

VZM గొట్లాం కస్తూరినగర్‌లో చ॥గ॥ 5000/- రూ॥ సరోజనగర్‌లో చ॥గ॥ 1500/- రూ॥, రింగ్ రోడ్ ఐస్ ఫ్యాక్టరీ దగ్గర 265 చ॥గ॥ 70 L. సం॥ 9553255677, 9032478463.

వైజాగ్- విజయనగరంరోడ్డు జొన్నాడ జంక్షన్ వద్ద భారత్ పెట్రోల్‌బంకు ప్రక్క రోడ్డుకి 500 మీ॥ దూరంలో VUDA ప్లాట్లు కలవు. సంప్ర॥ ✆ 9848143470, 7032023234.

TO-LET

విజయనగరం, కంటోన్మెంట్, సెయింట్ జోసెఫ్ స్కూల్ వెనుక 2 BHK ఇండివిడ్యువల్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్, మునిసిపల్ కొళాయి, కార్ పార్కింగ్‌తో సహా అద్దెకు కలదు. అద్దె: 6500/- Con: 9492520459.

VZMటౌన్ కనపాక ఉడాకాలనీ Phase-III, MIG-III, H. 1 to 259 2 B/R గల ఇల్లు అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. Cont: 08922-244213. Cell: 8919702742.

COMMERCIAL

విజయనగరంలో పాల్‌నగర్ మెయిన్ రోడ్డు, బ్యాంకు, షాపు, ఈ సేవా, ఎనీ కమర్షియల్‌కు అద్దెకి ఇవ్వబడును. Cont: 8008136370.

JOBS

Chalin Microns India Pvt. Ltd, T.Boddavara Junior Accountant/ Accountant & Tally. Experience Candidates- 4 Nos. Requirement urgent. email id naveen@chalinmicrons.com Cont: 9618781103.

Urgent Requirement of Computer Operator. Salary 6000/- Alpha Scans, Kota Jn. VZM Town. Cell: 08922224034, 9246515777.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్‌చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్టు కావలెను. జీ: 13,000 + OT + రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

10th, ఇంటర్ (P/F) కలిగిన (APEX) REGD Co.లో జాబ్స్ కలవు. వ: 28 సం॥లలోపు, వేతనం 8,500-15000/- ఫీజ్‌లేదు. రూమ్ ఫ్రీ ✆ 94913 22238.

ఫైనాన్స్ కం॥లో Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F. 7097123016, 7097723016.

ST, SC, BC నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు, 3 నెలలపాటు ఉచిత భోజనం & హాస్టల్ సదుపాయం కలదు. ఎలక్ట్రికల్, కంప్యూటర్స్, ఇంగ్లీష్‌లో ట్రైనింగ్‌ఇస్తూ జాబ్స్ ఇవ్వబడును. Ph: 7013642382, 9494928364.

శ్రీ లలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్‌కి ఆయాలు, అటెండర్లు, నర్సులు కావలెను. (భోజనం+ వసతి) విజయవాడ. ✆ 96032 49933/44.

ప్రముఖ స్వీటుషాపు విశాఖపట్నంలో పనిచేయుటకు సేల్స్ Man's హెల్పర్స్, అసిస్టెంట్ స్వీటు మాస్టర్లు & ఆఫీసుబాయ్స్, క్యాషియర్స్ కావలెను. (పురుషులు మాత్రమే) Ph : 7032521815,

వైజాగ్‌సిటీలో 18 సం॥ దాటిన SC, ST అబ్బాయిలకు అన్ని కేటగిరీలకు అమ్మాయిలకు కంప్యూటర్, టైపు, ఇంగ్లీషు నేర్పి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. నో ఫీజు. 7702855999.

సిమెంటు ఫ్యాక్టరీలో పనిచేయుటకు అర్జంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, రూం ఫ్రీ, క్యాంటీన్ వసతి కలదు. VSS కోదాడ, ✆ 95530 08933, 99516 60117.

ప॥గో॥జిల్లా పాలకొల్లులో ప్రముఖ మల్టీక్యూషన్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి కుక్స్, క్లీనర్స్, వెయిటర్స్ కావలెను. ✆ 98489 84488.

కొత్తగా ప్రారంభించిన కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, అసిస్టెంట్స్ కావలెను. జీతం: 17,000+ OT కలదు. రూం.+భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

విజయనగరం రింగ్‌రోడ్‌లో గల ఇంట్లో పనిచేయుటకు ఆడవారు ఇద్దరు కావలెను. ఒక్కొక్కరికి 3000/-+ రూమ్ ఇవ్వబడును. ✆ 7036350422, 9246677911.

మీజిల్లాలోని కంపెనీలలో వర్క్ చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

నిరుద్యోగ యువతీయువకులకు అనుదీప్ ఫౌండేషన్ ద్వారా కంప్యూటర్ శిక్షణ & పర్సనాలిటీ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశములు కల్పించబడును. సెల్స్: 7995554327, 7995554324.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

పార్ట్ / ఫుల్‌టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్‌చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు) ✆ 8142004925, 7799899869.

శ్రీకాకుళం, విజయనగరంలో ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఏజెంట్స్, టీం లీడర్స్ కావలెను. Cont: 8501009403, 8096122522.

AGL కాలేజిలో పనిచేయుటకు బస్ డ్రైవర్లు కావలెను. జీతం 9000. వయస్సు 60 సం లోపు. హెవీ లైసెన్స్ ఉండాలి. సెల్: 8919377992.

ప్రముఖ సంస్థనందు పర్మినెంట్‌గా Job చేయుటకు 18-26 సం॥రా లోపు యువకులకు ఉచిత శిక్షణలో స్టైఫండ్ 8 వేలు+ ఫ్రీ వసతి ట్రైనింగ్ అనంతరం మీ జిల్లాలో Job పర్మినెంట్ చేసి 25 వేలు సంపాదన. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ. 9177324459.

SECURITY GUARDS

వైజాగ్‌లో స్టీల్‌ప్లాంట్, షిప్‌యార్డు, RK బీచ్, & సాఫ్ట్‌వేర్ కం॥లో పని కొరకు "సెక్యూరిటీగార్డు" 10th పాస్, ఫెయిల్ జీతం: 15,000, 18,000 రూము భోజనం కలదు. Ph: 70953 09700 "వైజాగ్".

TOURS & TRAVELS

13 రో॥ రాజస్థాన్ యాత్ర: జైపూర్, అజ్మీర్, పుష్కర్, జోధ్‌పూర్, జైసల్మీర్, బిక్నీర్, అంబాజీ, ఉదయ్‌పూర్, మౌంటఅబు:- రైల్లో యాత్ర తేది 16-11-2017, మనిషి ఒక్కరికి 17499/- Sreeman Travels, VSP. 9949386768, 9963186928.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రజాదర్బారులో వినతుల స్వీకరణ



వినతులను పరిశీలిస్తున్న డీఆర్వో రాజ్‌కుమార్

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బారులో జిల్లా రెవెన్యూ అధికారి సాల్మన్‌రాజ్‌కుమార్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయా వినతుల్లో ప్రధానమైనవి ఇలా ఉన్నాయి. బీసీ కార్పొరేషన్ పరిధిలో విశ్వబ్రాహ్మణ సహకార సంఘాలకు నేటికి రాయితీ మొత్తం బ్యాంకు ఖాతాలో జమచేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విశ్వబ్రాహ్మణులు ఫిర్యాదు చేశారు. గుర్ల మండలంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మి అప్పలరాజుదొర ఫిర్యాదు చేశారు. అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు మూడుచక్రాల సైకిళ్లు, బ్యాటరీ వాహనాలు ఇప్పించాలని భాజపా నాయకులు పాకా ప్రమీలారాణి, పి.సంతోష్‌కుమార్ వినతిపత్రం సమర్పించారు. విజయనగరం పట్టణంలో కబేలా నిర్మించి దళిత, ముస్లింలకు జీవనోపాధి కల్పించాలని కేవీపీఎస్ నాయకులు తమ్మినేని సూర్యనారాయణ, రాకోటి ఆనంద్, మైనార్టీ నాయకుడు ఎం.డి.ఉమర్ కోరారు. జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో సమస్యలపై దృష్టి సారించాలని ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక నాయకులు మాతమురళీకృష్ణ, కనిగిరి శ్రీనివాసరావు, టొంపల నరసయ్యలు కోరారు. సదరం ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని విభిన్న ప్రతిభావంతులు, పింఛన్లు ఇవ్వాలని వృద్ధులు మొరపెట్టుకున్నారు. జిల్లా అధికారులంతా పార్వతీపురంలో నిర్వహించిన ప్రజాదర్బారులో పాల్గొనడంతో కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాదర్బారు వెలవెలబోయింది.

కలెక్టరు లేక తగ్గిన అర్జీదారులు



వినతులు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో లక్ష్మీశ, సంయుక్తకలెక్టరు-2 నాగేశ్వరరావు

పార్వతీపురం, న్యూస్‌టుడే : పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం కలెక్టరు వివేక్‌యాదవ్ ప్రజదర్బార్ నిర్వహిస్తారని ప్రకటించినప్పటికీ, ఆయన తరఫున సంయుక్తకలెక్టరు-2 నాగేశ్వరరావు వినతులు స్వీకరించారు. మొదట గంట సేపు ఐటీడీఏ పీవో లక్ష్మీశ వినతులు స్వీకరించారు. పార్వతీపురంలో కేంద్రమంత్రి అశోక్ పర్యటన ఉండడంతో ఆయన వెంట కలెక్టరు, ఐటీడీఏ పీవో పాల్గొన్నారు. ఆ తర్వాత సంయుక్త కలెక్టరు-2 ఒక్కరు వినతులు స్వీకరణ చేపట్టి, కార్యక్రమాన్ని ముగించారు. జిల్లాకు సంబంధించి వచ్చిన వినతులను కలెక్టరు కార్యాలయ సిబ్బంది వెంట తీసుకెళ్లారు. ప్రజల నుంచి సమస్యలపై వచ్చిన విజ్ఞాపనలను పరిష్కారం నిమిత్తం ఆయా శాఖలకు అందించారు. పార్వతీపురం ఉపప్రణాళిక ప్రాంతానికి సంబంధించిన వినతులు మాత్రమే ఐటీడీఏ కార్యాలయానికి అప్పగించారు. మక్కువ మండలం ఎర్రసామంతవలస గ్రామానికి చెందిన మర్రి సునీత పాఠశాలలో కార్యాలయ సహాయకురాలిగా నియమించాల్సిందిగా విన్నవించారు. సాలూరు మండలం కురుకుట్టి పంచాయతీ దళాయివలసగ్రామంలో రాగులు పిండి చేసుకొనేందుకు అవకాశం లేదని, తమకు మిల్లును అందజేయాలని ఆగ్రామస్థులు కె.నాగేశ్వరరావు కోరారు. కొమరాడ మండలం వన్నాం పంచాయతీ ఈదులవలసలో సమావేశాలు నిర్వహించుకొనేందుకు వీలుగా సామాజిక భవనాన్ని నిర్మించాల్సిందిగా కోరుతూ ఆ గ్రామస్థులు వినతిపత్రం ఇచ్చారు. పాచిపెంట మండలం జి.గుట్టరులో తాగునీరు, విద్యుత్తు సదుపాయాలుకల్పించాల్సిందిగా ఆ గ్రామానికి చెందిన ఎం.రాజు విజ్ఞప్తి చేశారు. జియ్యమ్మవలస మండలం శిఖబడి, జియ్యమ్మవలస గ్రామాలకు చెందిన యువకులు తమకు ఆటోలను రుణప్రాతిపదికన ఇప్పించాల్సిందిగా వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆదిభట్ల విగ్రహం కూల్చివేత బాధాకరం: పరకాల



ఆదిభట్ల విగ్రహానికి నివాళులర్పిస్తున్న పరకాల ప్రభాకర్

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వ మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఇటీవల ఈ మహనీయుని విగ్రహాన్ని కూల్చివేతకు గురికావటం బాధా కరమన్నారు. ఘటన జరిగిన క్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి విగ్రహ పునఃప్రతిష్ఠకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. వెంటనే విగ్రహం ఏర్పాటైందన్నారు. సాహితీ ప్రపంచంలో ఆదిభట్ల చాలా గొప్పవారన్నారు. ఆదిభట్ల నారాయణదాసు 153వ జయంతి సందర్భంగా ఈనెల 31న రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మహరాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో నిలువెత్తు కాంస్య విగ్రహం ప్రతిష్ఠంచనున్నారన్నారు. డాక్టర్ ఎ.గోపాలరావు, కాపుగంటి ప్రకాష్, డీపీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్ షిప్ పశ్చిమ గోదావరికే

- ముగిసిన ప్రాంతీయ హ్యాండ్‌బాల్ పోటీలు
- జాతీయ స్థాయిలో హైదరాబాద్ రీజన్ సత్తా చాటాలి
- ఉప కమిషనర్ ఏవై రెడ్డి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏవై రెడ్డి

కిల్తంపాలెం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో మూడు రోజులు నిర్వహించిన 28వ ప్రాంతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు సోమవారం సాయంత్రం ముగిశాయి. ఈ పోటీలలో కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన ఎనిమిది క్లస్టర్ల నుంచి వివిధ విభాగాలకు చెందిన బాల బాలకల జట్లు పాల్గొన్నాయి. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన పశ్చిమ గోదావరి బాల బాలికలు అన్ని విభాగాల్లో తమ సత్తా చాటి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. పోటీలో విజేతలందరికీ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు ముఖ్య అతిథిగా హాజరైన నవోదయ విద్యాలయ సమితి (హైదరాబాదు) ఉప కమిషనర్ ఏవై రెడ్డి అందజేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు త్వరలో బీహార్ లోని వైశాలిలో జరుగుతాయన్నారు. అక్కడ కూడా హైదరాబాద్ రీజియన్ క్రీడాకారులు తమ సత్తా చాటాలన్నారు. అనంతరం జాతీయ స్థాయి పోటీలకు 90 మంది వరకు క్రీడాకారులను అండర్-14, 17, 19 విభాగాలకు చెందిన బాల బాలికలను ఎంపిక చేశారు. శ్రీకాకుళం, కిల్తంపాలెం విద్యాలయాల ప్రధానాచార్యులు శ్రీనివాసరావు, అంజయ్య విజేతలను అభినందించారు.


వ్యక్తిగత ఛాంఫియన్ షిప్ అందుకుంటున్న పశ్చిమ గోదావరి జట్టు నాయకురాలు

ఉత్సాహంగా ఎంపికలు


తలపడుతున్న తైక్వాండో క్రీడాకారులు

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పోటీలకుగాను జిల్లా స్థాయిలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న స్కూల్‌గేమ్స్‌లో సోమవారం క్రీడా ఎంపికలు ఉత్సాహంగా సాగాయి. ఎంఆర్ మైదానంలో కబడ్డీ, యోగా, డీఎస్‌ఏ ఇండోర్‌లో తైక్వాండో ఎంపికలు నిర్వహించారు. వీటిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని త్వరలో రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన వారిని స్కూల్‌గేమ్స్ కార్యదర్శి కోరాడ వెంకట ప్రభావతి, పీడీ తవిటయ్య, ప్రతినిధులు కమలనాభరావు, సీహెచ్ వేణుగోపాలరావు, సన్యాసిరావు పాల్గొన్నారు.

30న ఎంపికలు: ఈనెల 30న అండర్-14 వాలీబాల్ రాజీవ్ క్రీడా మైదానం, అండర్-14, 17 బ్యాడ్మింటన్ ఎంపికలు ఇండోర్ మైదానం, అండర్-14, 17 స్విమింగ్(ఈత) డీఎస్‌ఏ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులో నిర్వహించనున్నట్లు కార్యదర్శి స్కూల్ గేమ్స్ కార్యదర్శి కోరాడ వెంకట ప్రభావతి తెలిపారు. ఆసక్తి గలవారు అదేరోజు ఉదయం 9గంటలకు మైదానంలో ఉండాలని పేర్కొన్నారు.


రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

సన్మానానికి ముగ్గురి ఎంపిక

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఈనెల 29న క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముగ్గురిని సత్కరించేందుకు క్రీడా శాఖ, ఒలింపిక్ సంఘం నిర్ణయించింది. అందులో భాగంగా సోమవారం సాయంత్రం సన్మానానికి ఎంపికైన ముగ్గురు పేర్లను ప్రకటించారు. స్కూల్‌గేమ్స్ కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయురాలు కోరాడ వెంకట ప్రభావతి, వ్యాయామ ఉపాధ్యాయులు బి.వైకుంఠరావులతో పాటు పారా ఒలింపిక్స్‌లో అథ్లెట్ విభాగంలో బంగారు పతకాన్ని సొంతం చేసుకున్న ఆర్.సోమేశ్వరరావులను సత్కరించనున్నారు. ఉదయం 9గంటలకు భాష్యం పాఠశాలలో క్రీడాకారులు, క్రీడా శిక్షకులు, ముఖ్య అతిథుల సమక్షంలో సన్మాన కార్యక్రమం జరగనుందని ఒలింపిక్ సంఘం కార్యదర్శి సీహెచ్ వేణుగోపాలరావు తెలిపారు.

క్రికెట్‌తో జిల్లాకు బలమైన అనుబంధం

పోటీలను ప్రారంభించిన కేంద్రమంత్రి అశోక్


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అశోక్‌గజపతిరాజు

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలం చింతలవలస వద్ద ఉన్న నార్త్‌జోన్ క్రికెట్ అకాడమీ మైదానంలో సోమవారం ప్రారంభమైన ఏసీఏ- సర్ విజ్జీ క్రికెట్ పోటీలకు వర్షం అడ్డంకిగా మారింది. అకాడమీలో సోమవారం ఉదయం ఆంధ్రా 11, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్‌ను కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్‌కు విజయనగరంతో ఎంతో అనుబంధం ఉందన్నారు. బీసీసీఐ అధ్యక్షుడుగా, భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా సర్ విజ్జీ పనిచేసి సేవలందించారన్నారు. అలాగే, తన తండ్రి పి.వి.జి.రాజు కూడా ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షులుగా పనిచేశారని గుర్తుచేశారు. ఈ ట్రోఫీ ప్రారంభించిన వందేళ్ల తర్వాత మళ్లీ ఇక్కడ నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సర్ విజ్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎం.వివేక్‌యాదవ్, అశోక్ గజపతిరాజు సతీమణి సునీలా గజపతిరాజు, కుమార్తె అతిధి గజపతిరాజు, ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షుడు జి.వి.కె.రంగరాజు, ఏసీఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్.అరుణ్‌కుమార్, నార్త్‌జోన్ అకాడమీ కార్యదర్శి జి.వి.సన్యాసిరాజు, విజయనగరం క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎం.వాసుదేవరాజు, ఏసీఏ జనరల్ మేనేజర్ కింజల్ సురత్‌వాలా, అకాడమీ పరిపాలనాధికారి త్రినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సందడిగా పోటీలు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని క్రీడా శాఖ, ఒలింపిక్ సంఘం సంయుక్తంగా ఆదివారం విజయనగరం రాజీవ్ క్రీడా మైదానంలో నిర్వహించిన బాక్సింగ్, కబడ్డీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఈ పోటీలను డీఎస్‌డీవో ఎన్.సూర్యారావు, ఒలింపిక్ సంఘం కార్యదర్శి సీహెచ్.వేణుగోపాలరావు హ్యాండ్‌బాల్ కార్యదర్శి వి.మల్లిబాబు ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాక్సింగ్ శిక్షకులు బి.ఈశ్వరరావు పర్యవేక్షణలో బాక్సింగ్, అనిల్ పర్యవేక్షణలో కబడ్డీ పోటీలు జరిగాయి. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 29వ తేదీన బహుమతుల ప్రదానోత్సవం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


కబడ్డీ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

క్రీడాలోకం

క్రీడలతో మానసిక ఉత్తేజం

విలువిద్య జిల్లా జట్ల ఎంపిక పోటీలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: నిత్యం క్రీడా సాధన చేస్తే విద్యార్థుల్లో మానసిక ఉత్తేజం పెంపొందుతుందని డిప్యూటీ డీఈవో సత్యనారాయణమూర్తి అన్నారు. రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా పోటీలకు జిల్లా విలువిద్య జట్ల ఎంపికలు సోమవారం పార్వతీపురంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగాయి. ఈ ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పోటీల్లో సత్తా చాటితే ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు. ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణకు బాటలు వేసే క్రీడా సాధనకు తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా విలువిద్య క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచి పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

జిల్లా జట్లకు ఎంపికైన వారు

జిల్లా విలువిద్య జట్లలో స్థానం సంపాదించేందుకు క్రీడాకారులు నువ్వా నేనా అన్న విధంగా పోటీ పడ్డారు. అండర్-14 బాలురు, బాలికలతో పాటు అండర్-17 విభాగంలో క్రీడాకారుల ఎంపికలు జరిదాయి. అండర్-14 విభాగంలో బాలుర జట్టుకు సీహెచ్. మోహనరావు (సువర్ణ పాఠశాల), ఎస్.బాలు, టి.శంకరరావు, ఎం.అజయ్ ఎంపికయ్యారు. బాలికల జట్టుకు బి.వెంకటలక్ష్మి (పార్వతీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల), వి.అనిత, వి.ప్రవల్లిక అర్హత సాధించారు. అండర్-17 విభాగంలో బాలుర జట్టుకు పి.వాసు, వి.తనోజ్, కె.శ్రీను ఎంపికయ్యారు. బాలికల జట్టుకు టి.గంగోత్రి (సువర్ణ హైస్కూల్, సీతానగరం), బి.సునీత, ఐ.యోగిత, పి.రాధాదేవి అర్హత సాధించారు. పీఈటీ దేముడు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపిక పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యాయామ ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు (పెదబొండపల్లి), ఎస్.మురళి(నర్సిపురం), ఎం.శ్రీనివాసరావు(సీతానగరం) వ్యవహరించారు. పోటీల నిర్వహణలో పాఠశాల హెచ్ఎం వై.విమలకుమారి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు డీటీ గాంధీ, ఉపాధ్యాయులు సహాయ సహకారాలు అందించారు.


పోటీలను ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఈవో సత్యనారాయణ

భళా బాలికలు



- చదువు, క్రీడా, సాహిత్య రంగాల్లో రాణింపు
- కుమురాం కస్తూర్బా విద్యార్థినుల ఘనత

సాధారణంగా కస్తూర్బా విద్యార్థులు ఇతర పాఠశాలల కంటే స్థాయి తక్కువగా ఉంటుంది. ఇందుకు భిన్నంగా జామి మండలం కుమరాం కస్తూర్బా విద్యార్థినులు చదువు, క్రీడలు, సాహిత్య రంగాల్లో చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా 10వ తరగతిలో 99 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సుమారు 70 మంది వరకు ఎంపికయ్యారు. సాహిత్య రంగంలోనూ తమకు తిరుగులేదని నిరూపిస్తున్నారు. – కుమరాం(జామి) న్యూస్‌టుడే

జామి మండలం కుమరాం కస్తూర్బా పాఠశాలలో పలువురు విద్యార్థినులు క్రీడల్లో చక్కటి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. 2013-14 నుంచి ఇంతవరకు ఖోఖో, అథ్లెటిక్, వాలీబాల్ అంశాల్లో సుమారు 70 మంది రాష్ట్రస్థాయికి వెళ్లారు. ప్రత్యేకాధికారిణి బి.ఉమ ప్రత్యేక చొరవ తీసుకోవడం అందుకు తగ్గట్లుగా వ్యాయామ ఉపాధ్యాయురాలు పి.భవాని చక్కటి శిక్షణ ఇవ్వడంతో ప్రతిసారి ఈ పాఠశాల నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికవుతున్నారు. 2015-16లో తాటిపూడిలో జరిగిన క్రీడల్లో ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. యోగాలోనూ రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి తాము ఎవరికీ తీసిపోమని నిరూపించారు. సూరెడ్డి సత్య స్పోర్ట్సు పాఠశాలలో ప్రవేశించడమే కాకుండా వాలీబాల్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి ప్రస్తుతం భారతదేశం తరఫున ఆడడానికి శిక్షణ పొందుతుంది.



రాష్ట్రస్థాయికి ఎంపికైన కస్తూర్బా విద్యార్థినులు

ప్రతిరోజు తర్ఫీదు

ఈ పాఠశాలలో ప్రతిరోజు క్రీడల్లో విద్యార్థినులకు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. పిరమిడ్‌లు, యోగా, అథ్లెటిక్ వంటి అంశల్లో శిక్షణ ఇస్తున్నారు. హిందీ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సాలూరి సంతోషి రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు తీసుకున్నారు. ఈమె హిందీ ఉపాధ్యాయురాలైనా సాహిత్యంలో అనేక బహుమతులు రాష్ట్రస్థాయిలో కైవసం చేసుకున్నారు. ఈమె విద్యార్థినులను తెలుగులో జిల్లా స్థాయిలో ఎక్కడ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరిగినా ప్రత్యేక శిక్షణ ఇచ్చి పోటీలకు సిద్ధం చేయడంతో వారంతా ప్రథమ స్థానంలో నిలుస్తున్నారు.



- ఈమె పేరు **సూరెడ్డి సత్య.** జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారిణి. ఈ పాఠశాలలో ఇచ్చిన శిక్షణతో వాటీబాల్‌లో జాతీయ స్థాయికి ఎదిగానని చెబుతుంది. ప్రత్యేకాధికారిణి, వ్యాయామ ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహంతోనే ఈ స్థాయిలో ఉన్నట్టు చెప్పింది.

అన్ని రంగాల్లో రాణిస్తున్నారు



తమ పాఠశాలలో విద్యార్థినులు క్రీడలు, చదువు, సాహిత్యంలో ప్రతిభ కనబరుస్తున్నారు. ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతో వీరిని మంచి విద్యార్థినులుగా తయారు చేస్తున్నట్లు ప్రత్యేకాధికారిణి **బి.ఉమ** చెబుతున్నారు. అనేకమంది రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్నారని, వీరిలో చాలా మందికి పతకాలు వచ్చాయని వ్యాయామ ఉపాధ్యాయురాలు పి.భవాని చెప్పారు. పిల్లలకు సాహిత్యంలో తర్ఫీదు ఇస్తున్నట్లు హిందీ ఉపాధ్యాయిని సాలూరు సంతోషి చెప్పారు.




తాటిపూడిలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న కస్తూర్బా క్రీడాకారిణులు

జనభాషకు జేజేలు

సామాన్యుడికి చేరువ చేసిన గిడుగు, గురజాడ

నేడు తెలుగు భాషా దినం



"భాషలేనిదే సంస్కృతి లేదు. సంస్కృతిలేని జాతి ఎండిపోయిన నది వంటిది" రవీంద్రనాథ్ ఠాగూర్

పండిత భాష సంకెళ్లలో చిక్కి, సామాన్య జనులకు దూరమవుతున్న సాహిత్య సంపదను జన సామాన్యానికి చేరువ చేయడానికి సంప్రదాయక వాదులతో పెద్ద యుద్ధమే జరిగింది. ఇందులో సంప్రదాయవాదులు చేసిన దాడులను తట్టుకొని, వారి అవహేళనలను దిగమింగి, లక్ష్య సాధనకోసం మడమతిప్పని ప్రయాణం చేశారు గిడుగు రామ్మూర్తి పంతులు. ఆయన అడుగుజాడల్లోనూ నడిచారు గురజాడ అప్పారావు. అందుకే వీరిపై దుష్ట చతుష్టయంగా ముద్ర కూడా వేశారు.

..అయినా వెరవకుండా జనభాషకు సాహిత్యపట్టాభిషేకం చేశారు. వ్యవహారిక భాషలో రచనలు చేసి జనబాహుళ్యానికి సాహిత్యాన్ని చేరువ చేసిన కృషి గురజాడ రచించిన కన్యాశుల్కం నాటకం ప్రదర్శించి 125 ఏళ్లు పూర్తయింది. ఇదే సమయంలో వ్యవహారిక భాషకు ప్రాణం పోసిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి రావడం కాకతాళీయమే. వీరిద్దరిదీ జిల్లాతో విడదీయరాని అనుబంధం. వీరి కృషికి ఈ నేల అక్షరనీరాజనాలు అందించాల్సిందే. – న్యూస్‌టుడే, పార్వతీపురం, సాలూరు గ్రామీణం


సాధారణ జనులు మాట్లాడుకొనే వాడుక భాషే జాతి సంస్కృతిని, సంప్రదాయాలను బతికించే జీవ ద్రావకం అని గిడుగు రామ్మూర్తి పంతులు భావించారు. [illegible]

దుష్టులు కాదు.. దూరదృష్టిపరులు

[illegible]

నవ్విన నాపచేను పండిందా..

[illegible]



నాటకరచనతో నోరుమూయించారు

[illegible] ...శుల్కం నాటకాన్ని వ్యవహారిక భాషలో రాసి ప్రదర్శనకు పెట్టారు. శతాబ్దాలు గడుస్తున్నా, ప్రస్తుత సమాజంలో కన్యాశుల్కం లేకపోయినా. . ఇప్పటికీ ఆనాటకం సజీవంగా ఉంది. అది వ్యవహారిక భాష గొప్పతనంగా చెప్పుకోవచ్చు. దాన్ని నిరూపించిన దార్శనీకుడు గురజాడ.

సవరభాషకు లిపి.. శాసనాల పరిశోధన

గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాష ఉద్యమానికి దిక్సూచిగానే కాకుండా సవరభాషకు లిపిని కనుగొన్న భాషకర్తగా పేరుంది. లిపిని తయారుచేసేందుకు సవరలు జీవించే గూడల్లో నివసించి, వారితో కలసి జీవించి ఆభాషపై పట్టు సంపాదించడమే కాకుండా మలేరియా వ్యాధి బారిన పడి వినికిడి శక్తిని కోల్పోయారు. గిరిజనులను ఉద్యమకారులుగా తయారుచేస్తున్నారనే నిందలను కూడా భరించి సవరభాషకు జీవాన్ని ఇచ్చారు. ఇప్పటికీ ఏజెన్సీలో సవర భాష సజీవంగా ఉందంటే గిడుగు పుణ్యమేనని చెప్పకతప్పదు. రాజశాసనాలు కేవలం గోడలకే పరిమితం కాకూడదని, అందులోని విషయాన్ని తెలుసుకొని శాసనాల్లో ఉన్న అంశాలను తెలియజేసే కృషిని చేసిన బహుముఖప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి పంతులు. శ్రీముఖలింగం ఆలయం గోడలపై ఉన్న శాసనాలను చదివి, వాటిపై పరిశోధనలు చేసిన భాషప్రేమికుడు ఆయన.


ఆత్మాభిమానంతో బతికించుకుందాం



భాష సంస్కృతికి మూలం. భాష లేకుంటే సంస్కృతి లేనట్టే. తెలుగువాళ్లమని, తెలుగుజాతి మనదని గర్వంగా చెప్పుకోగలగాలంటే మన భాషను ఆత్మాభిమానంతో బతికించుకోవాలి. మాతృభాషకు సాధికారత ఇవ్వాలి. ఇతరభాషలను నేర్చుకోవడం వల్ల స్వభాష సుసంపన్న కావాలే కానీ మాతృభాషను చులకన చేయకూడదు. తల్లికి విషమిచ్చి చంపే దౌర్భాగ్యం మనకొద్దు. వ్యవహారిక భాషలో సౌందర్యం అంతా సామెతలు, నానుడుల్లోనే ఉంటుంది. భాషసొగసు, అందాన్ని కాపాడుకుంటూ.. తల్లిభాషను బతికించుకొనే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలి.

– గంటేడ గౌరునాయుడు, కవి. రచయిత.







భావితరాలకు స్వచ్ఛమైన తెలుగు మాండలికాన్ని అందించే బాధ్యత ప్రస్తుత ప్రభుత్వాలదే. కొన్నేళ్లుగా తెలుగు మాండలికం అనేక మార్పులకు గురైంది. పాలనలో అన్ని కార్యకలపాలు తెలుగులోనే జరగాలి. అలాగని హిందీ, ఆంగ్లం వద్దని కాదు. రాష్ట్రంలో రాణించాలంటే తెలుగు, దేశం వెలుపలి గుర్తుంపు రావాలంటే హిందీ, దేశం బయట రాణించాలంటే ఆంగ్లం అవసరం.

అమరావతిలో జరిగిన పౌర సన్మానంలో భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు

తెలుగులో తీర్పులిచ్చిన మోజేస్

తెలుగుభాషను పాలనా భాషగా చేయాలనే గిడుగు స్వప్నాన్ని సాకరం చేసిన వారు కొందరు వ్యవస్థలో ఉన్నారు. గతంలో పార్వతీపురం, కురుపాం న్యాయస్థానాల్లో జడ్జిగా పనిచేసిన మోజేస్ తన తీర్పులను అచ్చతెలుగులో ఇచ్చి తెలుగుభాష ఉన్నతికి కృషిచేశారు.

పట్టం కట్టాల్సిందే..

తెలుగుకు పట్టం కట్టాలంటే ముందుగా పాలనా వ్యవహారాల్లో అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఇటువంటి ప్రయత్నాలు అన్ని విభాగాల్లోనూ చేయాలి. తెలుగులో దస్త్రాలు రాయడం, అనుమతులు ఇవ్వడం, లేఖలు రాయడం తల్లిభాషకు ఇచ్చే గౌరవంగా ఉద్యోగులు భావించి అమలుచేయాలి. ఇప్పటికీ చాలా శాఖల్లో ఉత్తర్వులు ఆంగ్లంలోనే జారీ చేస్తున్నారు. ఒకటి రెండు తెలుగులో ఉంటున్నా అందులో కొన్ని పదాలకు అర్థాలు వెతుక్కోవాల్సిన పరిస్థితి.

తల్లిదండ్రులు ఏం చేస్తే బాగుంటుంది

ప్రస్తుత తరం యువతకు స్పష్టమైన తెలుగు రాకుండా పోతుంది. వ్యవహారిక పదాలు కనమరుగవుతున్నాయి అందుకనే తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్నతనం నుంచే పెద్ద బాలశిక్షతో ముందుకు సాగాలి. పంచతంత్ర కథల్లో ఉండే తెలుగు పదాలు నూరిపోయాలి. ఇంట్లో తెలుగు మాట్లాడేలా చేయాలి. ఆంగ్ల కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తున్నా ఆంగ్లంలో మాట్లాడడం అనేది పాఠశాలకు పరిమితం చేయాలి తప్పించి ఇంట్లో మాత్రం మాట్లాడించకూడదు. ఇంట్లో సైతం స్కూల్‌లో సార్ ఏం చెప్పారంటూ అడుగుతున్నారు. అదే మీ పాఠశాలలో మీ ఉపాధ్యాయుడు ఏం చెప్పారు అని అడిగితే పిల్లలు బిక్క ముఖం వేస్తున్నారు. ఈ పరిస్థితి నుంచి పిల్లలు బయట పడేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాల్సిందే.

ప్రతి ఇంట్లో తెలుగు నిఘంటువు ఉండాలి



తెలుగు వ్యవహారిక పదాలు తెలియాలంటే తెలుగు కోశ పదాలతో పాటు తెలుగు నిఘంటవును అందుబాటులో ఉంచాలని చెబుతున్నారు చీపురుపల్లికి చెందిన తెలుగు పరిశోధనవేత్త డా. దన్నాన అప్పలనాయుడు. దీంతో పిల్లలకు తెలుగు పట్ల జిజ్ఞాస పెరుగుతుందని అంటున్నారు. ఇంకా ఆయన మాటాల్లో ఒక్కసారి చూస్తే.. ప్రస్తుత రోజుల్లో తెలుగు మాండలికానికి ప్రాధాన్యత తగ్గిపోయింది. స్వచ్ఛమైన మాండలికం కనుమరుగు కాకుండా ఉండాలంటే తెలుగు నిఘంటువులో రోజుకో పదం వంతను నేర్పించాలి. తెలుగును ప్రస్తుతం మార్కుల దృష్టిలోనే చదువుతున్నారు.

ఎందుకు విఫలమవుతున్నాం..

అధికార భాషా చట్టం ఉంది. అధికార భాష సంఘాన్ని క్రమం తప్పకుండా నియమిస్తున్నారు. అయినా తెలుగు అధికార భాషగా అమలు చేయడంలో విఫలమవుతున్నాం. దానికి కూడా కారణాలు లేకపోలేదు. ● తమిళనాడు, మహారాష్ట్రల నుంచి మనం ఏమీ నేర్చుకోవడం లేదు. అక్కడ భాషా అమలుకు అంకితభావంతో కృషి చేస్తున్నారు ● అమలు పరచాల్సిన వారిలోనే చిత్తశుద్ధి కొరవడుతోంది. ● భాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రయోజనాన్ని, ప్రజాభీష్టాన్ని విస్మరిస్తున్నారు. ● తెలుగు అమలు పరచకపోతే శిక్షపడుతుందని కానీ, నష్టం కలుగుతుందని కానీ అధికారులలో భయం లేదు. ● నాయకుల్లో, అధికారుల్లోనూ శ్రద్ధ కనబడటం లేదు. ● తెలుగురాని ఐఏఎస్ అధికారులు తెలుగు నేర్చుకోకపోవడం, భాషపై చిన్నచూపు చూడటం. ● ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసేవారు వచ్చీరానీ ఇంగ్లీషులో మాట్లాడుకుంటూ ఉన్న తెలుగును విస్మరిస్తున్నారు. ● తెలుగు టైపు రైటర్లు, సాఫ్ట్‌వేర్‌లు అనుకున్న స్థాయిలో ఉండటం లేదు. ● ప్రతిజిల్లాకు సంబంధించిన నుడికారాల్ని, మాండలికాలను ఇప్పటికీ పరిశీలన చేయకపోవడం. ● ఇప్పటి వరకూ తెలుగు భ్రాష సాహిత్యభాషగా మాత్రమే ఉంది. బోధనా భాషగా, పరిపాలన భాషగా ప్రవేశపెట్టడంలో శాస్త్రీయ, సాంకేతిక రంగాలకు కూడా సరిపడగల తెలుగు పదాలు అమలు జరగకపోవడం. ● నిత్యం వాడుతున్న తెలుగు పదాలు, పదజాలలు గ్రంథస్థం కాకపోవడం

అదే అసలైన నివాళి

ప్రజాభాషలో పాలనవ్యవహారాలు, రచనలు, బోధనలు జరగాలని ఆకాంక్షతో అహర్నిశలు శ్రమించిన సాహితీమూర్తులకు వ్యవహారిక భాష దినోత్సవాలు జరిపి నివాళులు అర్పించడం కాదు. తెలుగునేలన తెలుగుభాష పరాయి భాషగా మారిపోతున్న వేళ ఇది. తెలుగుభాషకు ఊపిరి పోయండని ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు వంటి భాషాప్రేమికులు రాష్ట్రప్రభుత్వాలకు వేడుకుంటున్న సమయం ఇది. తెలుగుభాష ఔన్నత్యానికి ప్రభుత్వం కృషిచేయడం, తెలుగుభాషకు పాలనాగౌరవం అందించడం గిడుగు, గురజాడలకు అసలైన నివాళి .

ఏం చేస్తే మంచిది

● అధికారిక సమావేశాల్లో, సభల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, అనధికారులు తప్పనిసరిగా తెలుగులో మాట్లాడాలి. ఇది నియమం కావాలి. ● ప్రభుత్వ కార్యాలయాలకు ఉన్నట్టుగానే, ఇతర సంస్థల, ప్రైవేటు కార్యాలయాల బోర్డులు, బ్యానర్లు తెలుగులో ఏర్పాటు చేయాలి. చేయని వారిపై చర్యలు తీసుకోవాలి ● రాష్ట్రంలో ఇతర సంక్షేమ పథకాల మాదిరిగానే తెలుగు భాషాభివృద్ధికి కూడా విస్తృత ప్రచారం అవసరం. ● తెలుగు భాషాదినోత్సవాన్ని, వారోత్సవాల్ని ప్రతియేటా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలి. ● ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ బోధన, పోటీ పరీక్షల్లో తెలుగుకు ప్రాధాన్యం ఇవ్వాలి. ● విజ్ఞాన, సామాజిక శాస్త్ర రంగాలలో అనువాదాల్ని కాకుండా, స్వతంత్ర రచనలను ప్రోత్సహించాలి ● తేలిక మాటలతో, సరళమైన వాక్యాలతో అభిప్రాయం ప్రకటించే అలవాటును పెంచాలి. ● పరిపాలనకు సంబంధించి అన్ని వ్యవహారాల్లోనూ, తెలుగులో పదాలు లేకపోయినా సృష్టించుకోవడం సాధ్యం కాకపోయినా, తెలుగు వాక్యాల్లోనే ఇంగ్లీషు భాషా పదాల్ని కలిసి రాయడానికి అవకాశం ఇవ్వాలి. ● తెలుగు మాటల్లోనే పారిభాషిక పదాల్ని సృష్టించుకునే ప్రయత్నం చేయాలి. ● తెలుగు మాధ్యమంగా చదువుకున్న పట్టభద్రులకు ఉద్యోగావకాశాల్లో ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వాలి. ● భిన్న శాస్త్రాలకు సంబంధించి తెలుగు ద్వారా పరిశోధనలు చేయడానికి అవకాశాలు కల్పించాలి. ● తెలుగులో సంతకం చేయడానికి కూడా వెనుకడుగు వేసే ధోరణి తెలుగువారిలో పోవాలి. ● సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే సంభాషణలు, రచనలు, ఉత్తర్వులు అన్ని తెలుగులో ఉండాలి. ● ఏపీ గజిట్, జిల్లా గజిట్ తెలుగులో ప్రచురించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

పదిలంగా అల్లుకున్నా పందిరి



- తీగజాతి కూరగాయల సాగుతో ప్రయోజనం
- లాభాలు గడిస్తున్న రైతులు

కొత్తవలస, న్యూస్‌టుడే

నాణ్యమైన కూరగాయలు ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచడానికి, కోత సమయంలో జరిగే నష్టాన్ని తగ్గించి కోతను సులభతరం చేయడానికి పందిళ్లపై కూరగాయల పెంపకం దోహదపడుతుంది. రైతులు పందిళ్లు ఏర్పాటు చేసుకోవడానికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద 50శాతం రాయితీపై హెక్టారుకి గరిష్ఠంగా రూ.2.50 లక్షల వరకు ప్రభుత్వం ఉద్యాన పంటల అభివృద్ధిలో భాగంగా సాయం అందిస్తోంది. పందిళ్లపై కూరగాయల సాగుతో నాణ్యతతో పాటు 25 నుంచి 30 శాతం దిగుబడులు పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు. కొత్తవలస మండలంలోని పలువురు పందిళ్లపై కూరగాయలు సాగు చేస్తూ నాణ్యమైన ఉత్పత్తితో పాటు అధిక దిగుబడులు సాధిస్తున్నారు.

కొత్తవలస మండలం నిమ్మలపాలెం, దెందేరు, రాజపాత్రునిపాలెం గ్రామాల్లో ముగ్గురు రైతులు ప్రభుత్వం కల్పించిన రాయితీని వినియోగించుకుని కూరగాయలు సాగుకి పందిళ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వీటిని నిర్మించుకుని తీగజాతి కూరగాయలు పండిస్తున్నారు. ఆనపకాయలు, బీరకాయలు, కాకరకాయలు, పొట్లకాయలు వీరు పండిస్తున్నారు. ఈ విధానం ద్వారా కూరగాయలు సాగుచేస్తూ మిగిలిన రైతులకు భిన్నంగా నాణ్యమైన, అధిక దిగుబడులు సాధిస్తూ ప్రయోజనం పొందుతున్నారు. సౌర విద్యుత్తు ద్వారా డ్రిప్ విధానంలో పంటలకు నీరు అందిస్తూ అటు విద్యుత్తును, ఇటు నీటిని సద్వినియోగం చేస్తున్నారు.

సొంతంగా విత్తనాలు తయారీ

అర ఎకరా విస్తీర్ణంలో తీగ జాతి కూరగాయలు సాగు చేయాలంటే సుమారు రూ.6వేలు వరకు విత్తనానికే ఖర్చవుతుంది. మొదట్లో ఈ విధంగానే విత్తనాలు కొనుగోలు చేశారు. ఇప్పుడు మాత్రం సొంతంగా విత్తనాలు తయారు చేసుకోవడం అలవాటు చేసుకున్నారు. బాగా పండిన కాయలను విత్తనాల కోసం వదిలేస్తున్నారు. దీంతో విత్తన ఖర్చు తగ్గడమే కాకుండా బయటకు విక్రయించుకోవడానికి వీలు కలుగుతుందని సాగుదారులు చెబుతున్నారు. సేంద్రీయ, రసాయన పద్ధతులు పాటిస్తున్నారు.

రైతు బజారు ఏర్పాటు చేస్తే ప్రయోజనం

ఈ పంటల ద్వారా సాగుదారులే కాకుండా ప్రజలకు ప్రయోజనం కలగాలంటే స్థానికంగా రైతు బజారు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అంటున్నారు. వీరు పండిస్తున్న పంటలను స్థానికంగాను, విశాఖపట్నం నుంచి వచ్చే వ్యాపారులకు విక్రయిస్తున్నారు. వీరు సాగుదారుల వద్ద తక్కువ మొత్తానికి కొనుగోలు చేసి బయట మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుని ప్రయోజనం పొందుతున్నారు. అదే రైతు బజారు ఉంటే ఉత్పత్తిదారులు స్వయంగా వీటిని విక్రయించడానికి అవకాశం ఏర్పడి కొనుగోలుదారులు ప్రయోజనం పొందడానికి వీలు కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల నాణ్యమైన కూరగాయలు ఏరోజుకారోజు ప్రజలు పొందడానికి వీలు కలుగుతుంది.

వ్యాపారులే వచ్చి కొంటున్నారు..

మూడేళ్లుగా పందిళ్లపై కూరగాయలు సాగుచేస్తున్నాను. మొదట ఎకరా విస్తీర్ణంలో మొదలు పెట్టాను. ఉద్యానశాఖ నుంచి రూ.లక్ష రాయితీ ఇచ్చారు. ప్రస్తుతం ఎకరన్నర విస్తీర్ణంలో పందిళ్లపై కూరగాయలు వేశాను. పొట్ల, ఆనప, కాకర, బీర సాగుచేస్తున్నాను. ఒకసారి మాత్రమే పొట్లకాయలు పండించాను. తర్వాత నుంచి మిగిలిన మూడు రకాలు సాగుచేస్తున్నాను. ఆనప, కాకరకాయలు సాగు లాభదాయకంగా ఉంది. విశాఖపట్నం నుంచి వ్యాపారులు క్షేత్రానికి వచ్చి పండించిన కూరగాయలు కొనుగోలు చేసుకుని తీసుకెళ్తున్నారు. విత్తనాలకు రాయితీ ఇస్తే బాగుంటుంది. ఒక్కో పంటకు అర ఎకరా విస్తీర్ణానికి రూ.6 వేలు విత్తనాలకే ఖర్చు అవుతుంది. కొత్తవలసలో రైతు బజారు ఏర్పాటు చేస్తే మాకు, కొనుగోలుదారులైన ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది.



బొబ్బిలి కొండబాబు, రైతు, దెందేరు

'అన్నదాత' కార్యక్రమం చూశాకే

ఈ సంవత్సరం కొత్తగా ఎకరా విస్తీర్ణంలో పందిరిపై కూరగాయలు సాగు ప్రారంభించాను. సౌర విద్యుత్తు, బిందు సేద్యం సదుపాయాలు ఉన్నాయి. 'ఈటీవీ-అన్నదాత'లో ప్రసారం చేసిన పందిళ్లపై కూరగాయలు సాగు విధానాన్ని చూశాక స్ఫూర్తి పొందాను. నిమ్మలపాలెంలో కొట్యాడ శ్రీనివాసరావు పందిరిపై కూరగాయలు సాగుచేస్తుండటం చూసి నేను ఇందుకు ఉపక్రమించాను. ఉద్యానశాఖ సహకారంతో పందిరి ఏర్పాటుచేసుకుని ఆనప, బీర, కాకరకాయ, పొట్లకాయ పంటలు వేశాను. ఆనప బాగా వచ్చింది. కాయపెద్దదిగా, నాణ్యతతో ఉంది. వీటిని చూడగానే కొనేస్తున్నారు. విత్తనాలకు రాయితీ ఇస్తామని ఉద్యాన శాఖ ప్రకటించినా ఇంతవరకు విడుదల చేయలేదు. పందిరిపై కూరగాయలు సాగు ప్రయోజన కరంగానే ఉంది.



విన్నకోట రాజేష్, రాజపాత్రునిపాలెం

ధర కూడా ఎక్కువే వస్తోంది..

నాలుగు సంవత్సరాల నుంచి ఎకరా విస్తీర్ణంలో పందిళ్లపై కూరగాయలు సాగు చేస్తున్నాను. నేలపై ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో అన్ని రకాల కూరగాయలు పండిస్తున్నాను. పందిరిపై కాకర, బీర, ఆనప, పొట్లకాయ వేశాను. మూడు నెలలకోసారి పంట మార్చి వేస్తున్నాను. నేలపై పండించే కూరగాయలు కన్నా పందిరిపై కూరగాయలు నాణ్యత ఎక్కువగా ఉంటున్నాయి. దిగుబడి బాగుంటుంది. దీన్ని చూడగానే వెంటనే కొంటున్నారు. నేలపై పండించిన ఆనపకాయ ధరకన్నా పందిరిపై పండించిన ఆనపకాయకు రూ.2 ధర అధికంగా వస్తుంది. తెగుళ్ల బెడద లేదు. నేలపై పండించేవాటికి తెగుళ్ల బెడదతోపాటు కాయలపై మచ్చలు ఏర్పడి ధర తగ్గిపోతుంది. పందిళ్లు ఏర్పాటుకి ఎకరా విస్తీర్ణానికి ఉద్యానశాఖ రూ.లక్ష రాయితీ ఇచ్చింది.



కొట్యాడ శ్రీనివాసరావు, రైతు, నిమ్మలపాలెం

Junior Inter
STUDY PLAN
Physics

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_V.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant $\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (chapters 1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

To get a glamourous score...



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle $(\Omega) = \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi\ \text{Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as $S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration $\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. (10 × 2 = 20 marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. (6 × 4 = 24 marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. (8 × 2 =16 marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS

English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**

2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

'ఆర్టీసీ కార్గో సేవలకు సహకరిస్తాం'

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్గో సేవలకు ఎంప్లాయిస్ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని ఈయూ నెక్ రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు రవికాంత్, కృష్ణమూర్తి స్పష్టం చేశారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఆర్టీసీలో సరకు రవాణా సేవలు ప్రవేశపెడితే లాభాల బాటన సంస్థ నడుస్తుందని ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మాకర్ యజమాన్యాన్ని కోరగా నేటికి ఇది సాకారం కావటం సంతోషదాయకమన్నారు. ఈ సేవలకు ప్రయాణికులు ప్రయాణించే బస్సులతో సంబంధం లేకుండా ప్రత్యేక సరుకు రవాణా బస్సులు ఏర్పాటు చేయటం ద్వారా ప్రయాణికులకు అసౌకర్యం కలగని రవాణాను అందివ్వగలమన్నారు. ఈ సేవలు సంస్థను ఆర్థికంగా పరిపుష్టి చేస్తున్న తరుణంలో కార్గోకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఈయూ నాయకులు కె.వి.ఆర్.రాజు, సిహెచ్.పి.పట్నాయిక్, కె.ఎన్.రావు, కె.ఎస్.రావులు పాల్గొన్నారు.

సంగీత నృత్య కళాశాలలో ఆదిభట్ల జయంతి ఉత్సవాలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: మంగళవారం జరిగే హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు 153వ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపల్ అనురాధా పరుశరామ్ తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో ఆదిభట్ల నిలువెత్తు కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకు ఆదిభట్ల చిత్రపటంతో ఊరేగింపు, 9.30 గంటలకు దాసుగారి మనుమరాలు కామేశ్వరమ్మ, దాసు విగ్రహ శిల్పి రవిశంకర్ పట్నాయక్‌కు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. పది గంటలకు జయంతి సావిత్రి భాగవతార్ సావిత్రి చరిత్ర, కోటసచ్చిదానందశాస్త్రి భాగవతార్ సుందరాకాండ, కాళ్ల నిర్మల రుక్మిణీ కల్యాణం, పడాల కల్యాణి సీతాకల్యాణం, శివరామకృష్ణ భాగవతార్ గజేంద్రమోక్షం, సింహాచలం భాగవతార్ భక్త మార్కండేయ కథాగానం ఉంటుందన్నారు.

సీపీఎస్ నిరసన దీక్ష విజయవంతం చేయాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దుపై మంగళవారం కలెక్టరేట్ వద్ద తలపెట్టిన నిరసన దీక్షను విజయవంతం చేయాలని ఎస్టీయూ (రాష్ట్రోపాధ్యాయ సంస్థ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జోగారావు, డి.శ్యామ్ పిలుపునిచ్చారు. సోమవారం కస్పా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా దీక్షకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు దొర, అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్–అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాటీ్న: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగ్గె అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మీస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగ్రె, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

మా — ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్) , 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO — ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

చెరకు తోటల్లో జడచుట్లు



జడచుట్టిన తోట

చెరకు తోటలు పడిపోకుండా ఉండాలంటే జడచుట్టు విధానాన్ని ఆచరించాలని చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.భరతలక్ష్మి తెలిపారు.

చెరకు తోటలను జనవరి నుంచి మార్చి వరకు నాటుతారు. అవి ప్రస్తుతం పిలకదశ దాటి పెరుగుదల దశకు చేరుకున్నాయి. అక్టోబరు వరకు తోటలు ఏపుగా పెరుగుతాయి. ఈ దశలో పిలకలు గడలుగా మారి కణుపుల మధ్య దూరం పెరుగుతుంది. అక్టోబరు నెలాఖరుకు తోటలు సుమారు మూడు మీటర్ల ఎత్తువరకు పెరుగుతాయి. సాధారణంగా నవంబరులో తుఫానులు వస్తాయి. ఈ సమయంలో వర్షంతో కూడిన ఈదురు గాలులు వీస్తాయి. వర్షాల వల్ల మొక్క తల బరువు అధికమై వేర్లు బలహీన పడతాయి. దీంతో గాలులు వీసిన సమయంలో తోటలు సులభంగా పడిపోతాయి. చెరకు తోటలు పడిపోతే అనేక నష్టాలున్నాయి. వర్షాకాలంలో పడిపోయిన తోటల్లో పెరుగుదల ఆగిపోతుంది. కొన్ని గడలు విరిగిపోవడం వలన ఎలుకలు, ఉడుతలు, నక్కలు గడలను తినేస్తాయి. దీంతో దిగుబడులు తగ్గిపోతాయి. పడిపోయిన తోటల్లో చెరకు కణుపుల వద్ద వేర్లు ఏర్పడతాయి. గడల్లో నారశాతం పెరిగి బరువు తగ్గిపోతుంది. రసనాణ్యత లోపిస్తుంది. ఫలితంగా పంచదార దిగుబడులు తగ్గిపోతాయి. పడిపోయిన తోటలను నరికి గానుగాడితే ఎక్కువ శాతం మొలాసిస్‌లోకి పోయి పంచదార ఉత్పత్తి తగ్గుతుంది. పడిపోయిన తోటలోని గడలపై పగుళ్లు ఏర్పడతాయి. ఈ పగుళ్ల ద్వారా శిలీంద్ర బీజాలు వ్యాపించి గడలు కుళ్లిపోతాయి. చెరకు, పంచదార తగ్గిపోతాయి. పడిపోయిన తోట గడలు వంపులు తిరిగి ఉండటం వలన నరకడం కష్టమవుతుంది. రవాణా ఖర్చులు పెరిగిపోతాయి. కార్శి తోటల్లో ఖాళీలు ఏర్పడతాయి. బెల్లం నాణ్యత లోపిస్తుంది. ఈ నష్టాలన్నింటినీ అధిగమించాలంటే, సరైన సమయంలో చెరకు తోటలను నిలగట్టడం చాలా అవసరం. తోట పడిపోకుండా ఉండాలంటే భూమి తయారీ నుంచి ప్రత్యేక శ్రద్ధ అవసరం. లోతు దుక్కులు చేసుకోవాలి. బోదెలు లోతుగా తీసి ముచ్చులు నాటుకోవాలి. పంట వయస్సు నాలుగు నెలలు ఉన్నప్పుడు మొక్క మొదళ్లకు మట్టిని ఎగదోయాలి. పంట ఎదుగుదలను బట్టి మూడుసార్లు జడచుట్లు వెయ్యాలి. రెండు వరుసల్లోని చెరకు గడలను దగ్గరకు చేర్చి పండిన ఆకులను, ముదుర ఆకులను తాడుగా చేసి నాలుగు నుంచి ఆరు గడలను జడలోకి చేర్చి మెలిక వేస్తూ జడ చుట్టు వేసి నిలగట్టాలి. జడ చుట్టు వేసే సమయంలో మొవ్వులోని ఆరు నుంచి ఎనిమిది పచ్చని ఆకులు వదిలి, మిగిలిన ఆకులతో జడచుట్టు వెయ్యాలి. లేత ఆకులను జడలో వేస్తే మొక్క పెరుగుదల ఆగిపోయి గడలు సన్నబడి బరువు తగ్గుతాయి. గడలు నరికే సమయానికి చచ్చు గడలు ఎక్కువగా వస్తాయి. అంతేకాకుండా జట చుట్టు వేసే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండాలి. లేకపోతే వరుసలోని గడలను దగ్గరకు చేర్చే సమయంలో గడలు విరిగిపోతాయి.

– న్యూస్‌టుడే, అనకాపల్లి

పశుపోషణలో జాగ్రత్తలు

వర్షాకాలం పశుగ్రాసాలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారంగా అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాల్ని మిశ్రమ పంటగా సాగు చేసుకోవాలి. అధిక విస్తీర్ణంలో పశుగ్రాసాల్ని సాగుచేసి వేసవి కాలానికి సైలేజి రూపంలో నిల్వ చేసి భద్రపరుచుకోవాలి.

★ వర్షాకాలంలో నీరు, మేత పరిసరాలు, వాతావరణం కలుషితమవటం, పశువులు ఈదుర గాలులు, వర్షపు జల్లులకు గురికావటం, కొట్టాల్లో రొచ్చు, చెత్తా చెదారం చేరటం, నత్తలుండే ప్రదేశాల్లో మేపడం, జోరీగలు, గోమార్లు, దోమల సంఖ్య పెరగటం, వ్యాధిగ్రస్త పశువుల కళేబరాలను ఆరుబయట పడేయటం వల్ల పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, దొమ్మ తదితర అంటువ్యాధులు, జీర్ణాశయపు జలగవ్యాధి, కుందేటివెర్రి, థైలేరియాసిస్ వంటి వ్యాధులు కూడా సోకుతాయి. వ్యాధుల నివారణకు శుచి-శుభ్రత పాటించాలి. నీరు, మేత కలుషితం కాకుండా చూడాలి. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలి.

★ దోమలు, పేలు, మిన్నల్లులు వంటి బాహ్యపరాన్నజీవుల నిర్మూలనకు మందులు పిచికారీ చేస్తుండాలి. తడిసిన, కుళ్ళిన గడ్డిని మేపకూడదు. దాణా, పశుగ్రాసాలు తడిసి బూజు చేరకుండా భద్రపరచాలి.

★ పశువుల నీటి తొట్టిల్లో అయోడోఫర్, మెడిక్లోర్ వంటి మందుల్ని కలుపాలి. మురుగునీరు వెంటనే పోయేలా చూడాలి.

★ ఉరుములు, మెరుపులు, వర్షపు జల్లుల సమయంలో పశువులను బయటకు వదలకూడదు.

★ వర్షాకాలంలో పాకల్లో తేమ ఎక్కువగా ఉంటే ఫుట్‌రాట్ వంటి గిట్టల సమస్యలు ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఉత్పన్నమవుతాయి. కాబట్టి పాకల్లో నేలను పొడిగా ఉంచాలి. ఫుట్‌రాట్ చికిత్సకు మందులు వాడాలి.

ప్రమాదమా..? హత్యా..?

● విజయనగరం పురపాలిక కార్యాలయ సమీప కాలువలో మృతదేహం
● కనిపించని మంత్రి కార్యాలయ ఉద్యోగి ● నాలుగు రోజుల కిందట విజయనగరం వచ్చినట్లు సమాచారం



కాలువలో లభ్యమైన మృతదేహం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం పురపాలక సంఘం కార్యాలయం సమీపంలో గల పెద్ద కాలువలో 40 ఏళ్ల వయసు గల ఓ వ్యక్తి సోమవారం మధ్యాహ్నం మృతదేహం బయటపడింది. స్థానికుల సహకారంతో పోలీసులు ఆ మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే ఆ వ్యక్తి హత్యకు గురయ్యాడా..? లేక ప్రమాదవాశాత్తు పడిపోయాడా...? అనేది తేలాల్సి ఉంది. అతని జేబులో లభించిన ఆధారాలకు, మృతుని ఆకారాలకు పొంతన కుదరకపోవడంతో పోలీసులు, కుటుంబ సభ్యులు సైతం ఎటూ తేల్చలేకపోయారు. ప్రస్తుతానికి అనుమానాస్పద మృతిగా రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం మృతదేహాన్ని కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతుని జేబులో లభించిన గుర్తింపు కార్డులో చిత్రం

మృతుడి జేబులో గుర్తింపు కార్డులు..

మృతుడి జేబులో నుంచి ఆధార్‌కార్డు, ఐడెంటీ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అయితే అవి ఎంవీ కామేశ్వరరావు పేరు మీద ఉన్నాయి. పోలీసులు వాటి ఆధారంగా కుటుంబ సభ్యులకు దర్యాప్తు చేయగా, బొబ్బిలిలో ఎంవీ కామేశ్వరరావుకు కుటుంబ సభ్యులన్నట్లు నిర్ధారించుకొని వారికి సమాచారం చేరవేశారు. అయితే చనిపోయిన వ్యక్తి తన బంధువా..? కాదా..? అనేది వారు సైతం నిర్ధారించుకోలేకపోతున్నారు. కాని ఆధార్‌కార్డు, ఐడెంటీ కార్డు మాత్రం తన బంధువువేనని అన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

ఎంవీ కామేశ్వరరావు ఎవరు..?

మృతుని జేబులో లభించిన ఆధార్‌కార్డు, ఐడెంటీ కార్డులను చూస్తే విజయవాడ సచివాలయం, గనుల శాఖ మంత్రి రంగారావు కార్యాలయంలో కార్యాలయ సబార్డినేట్(పొరుగు సేవల ఒప్పంద ఉద్యోగి) కింద పనిచేస్తున్న ఎంవీ కామేశ్వరరావు పేరు మీద ఉన్నాయి. ఈయన గతంలో భూమా నాగిరెడ్డి వద్ద హైదరాబాద్‌లో పనిచేసేవారు. ఆ తర్వాత మంత్రి రంగారావు వద్దకు ఏపీ సచివాలయానికి వచ్చేశారు. నాలుగు రోజుల కిందట విజయనగరం వచ్చిన కామేశ్వరరావు తన బంధువులలో ఒకరికి గుండె శస్త్రచికిత్స జరిగిందని, చూసి వెళ్లేందుకు వచ్చానని, నాలుగు రోజులు సెలవు కావాలని మంత్రిని అడిగి వెళ్లాడు. ఆ తర్వాత అతని చరవాణి పనిచేయడం లేదు. ఎక్కడ ఉంటాడో..? ఎవరికి తెలియదని మంత్రి సహాయకులు పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది.

చనిపోయిందెవరు..?

మృతుని వయసు 35 నుంచి 45 ఏళ్ల మధ్య ఉంటుంది. ఆధార్‌కార్డు, ఐడెంటీ కార్డులో ఎంవీ కామేశ్వరరావు వయసు 52 ఏళ్లుగా ప్రస్తుతానికి తెలుస్తోంది. చనిపోయింది కామేశ్వరరావు కాకపోవచ్చునని మంత్రి సహాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం తెల్లని వస్త్రాలు తప్ప ఇతర దుస్తులు ధరించే అలవాటు కామేశ్వరరావుకు లేదని అంటున్నారు. అయితే విజయనగరంలో మంత్రిని కలవడానికి వచ్చినప్పుడు కామేశ్వరరావు తన పర్సు పోయిందని, అందులో డెబిట్, క్రెడిట్ కార్డులతో పాటు ఆధార్, ఐడెంటీ కార్డులున్నట్లు మంత్రి సహాయకుల వద్ద చెప్పినట్లు సమాచారం. మరి చనిపోయిన వ్యక్తి వద్దకు అవి ఎలా వచ్చాయన్నది అనుమానాస్పదంగా మారింది. మరోపక్క కామేశ్వరరావు చరవాణి పనిచేయడం లేదు. ఆయనకు ఇంకా వివాహం కాలేదని, ఎప్పుడో తప్ప విజయనగరం అంతగా వచ్చేవాడు కాదని, అయినా చనిపోయింది కామేశ్వరరావా..? కాదా..? అనేది నిర్ధారించుకోలేకపోతున్నామని కుటుంబ సభ్యులు పోలీసుల విచారణలో అనుమానం వ్యక్తం చేశారు.

కాలువపై ముందే హెచ్చరించిన 'ఈనాడు'

ఇదిలా ఉండగా, ఏ కాలువలో అయితే మృతదేహం బయటపడిందో..ఆ కాలువ గురించి 'ఈనాడు' పత్రికలో సోమవారం 'ప్రాణం పోయినా 'మార్పులేదు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. గతంలో ఇదే కాలువలో ఓ మహిళ ప్రమాదవాశాత్తు జారి పడి గల్లంతైన విషయం పట్టణ ప్రజలందరికీ తెలిసిందే. ప్రమాదకరమైన పరిస్థితిలో పట్టణంలో కాలువలున్నాయని, వర్షమొస్తే ఏవీ దారులో..? ఏవీ కాలువలో తెలియని పరిస్థితి ఉందనే వివరాలతో కథనలు వచ్చింది.



ప్రాణం పోయినా మార్పులేదు...

ఈ కాలువ చరిత్ర ఏమిటో తెలుసా...ఓసారి ఒక మహిళ తన కుమార్తె వివాహం కోసం పెండ్లి కార్డులు ఇచ్చేందుకు విశాఖ నుంచి విజయనగరం వచ్చింది. కూరగాయాల మార్కెట్లోకి వెళ్లి బయటకొస్తున్న సమయంలో కాలువ ఏదో..? రోడ్డు ఏదో తెలియక ప్రమాదవశాత్తు జారిపడిపోయింది. మూడు రోజుల తర్వాత పెద్ద చెరువు సమీపంలో మృతదేహం దొరికింది. ఈ ఘటన జరిగి సుమారు ఎనిమిదేళ్లు కావస్తుంది. అయినా ఇక్కడి పరిస్థితి మారలేదు. కాలువపై పలకలు, గ్రిల్స్ వంటివి వేశారు. అయితే వర్షం వస్తే ప్లాస్టిక్ వ్యర్థాలు చేరి నీరు వెళ్లేందుకు ఆటంకంగా ఉంటుందని పలకలు, గ్రిల్స్ తీసి వదిలేస్తున్నారు. ఈ కాలువకు ఆనుకొని చిరు వ్యాపారులు జీవనం సాగిస్తుంటారు. వీరు ప్రమాదవశాత్తు వెనక్కి-గాని తూలితే గల్లంతు కాక తప్పదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పురపాలక కార్యాలయం వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయిన కాలువ

– న్యూస్‌టుడే, విజయనగరం రింగురోడ్డు

అభివృద్ధి కార్యక్రమాలే తెదేపాను గెలిపించాయి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధే నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా ఘనవిజయానికి ప్రధాన కారణమని జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే మీసాలగీత అభిప్రాయపడ్డారు. నంద్యాల గెలుపు అభివృద్ధికి పిలుపు నినాదాంతో సోమవారం విజయనగరం మండలం దుప్పాడ తెదేపా ఉత్తరాంధ్ర కార్యకర్తల శిబిరంలో వారు ముందుగా మొక్కలు నాటారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేకు కోసి వేడుకలు జరిపారు. దేశంలో మంచి పరిపాలనాధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకి పేరు ఉందని వారు చెప్పారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా తెదేపా ఘువిజయం సాధిస్తుందని వారు ప్రకటించారు. శిబిరం డైరక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు బలగం కృష్ణమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేకు కోస్తున్న జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి, ఎమ్మెల్సీ సంధ్యారాణి, ఎమ్మెల్యే గీత



విజయసంకేతాలు చూపుతున్న తెదేపా నాయకులు

నంద్యాల విజయోత్సవ సందడి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: నంద్యాల ఉపఎన్నిక విజయం తెలుగుదేశం పార్టీకి ఉత్సాహాన్నిచ్చింది. పార్టీశ్రేణుల్లో విజయోత్సవ సందడి చోటుచేసుకుంది. గెలుపు నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచే పార్టీ నాయకులు అశోక్‌బంగ్లాలో అంతర్జాలం వద్ద కూర్చొని లెక్కింపు ప్రక్రియను తిలకించారు. రౌండ్లు వారీగా మెజార్టీని తెలుసుకుంటూ ఆనందోత్సవాల్లో మునిగితేలారు. విజయం ప్రకటన అనంతరం విజయ సంకేతాలు చూపుతూ బంగ్లా నుంచి బయటకు వచ్చి జాతీయ రహదారి -26పై బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పార్టీ కేంద్రమంత్రి కుమార్తె అధితి గజపతిరాజు, జిల్లా అధ్యక్షులు మహంతి చిన్నంనాయుడు, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీరాజు, జడ్పీటీసీ సభ్యులు తుంపిల్లి రమణ, పార్టీ నాయకులు ఎస్.ఎన్.ఎం.రాజు పాల్గొన్నారు.

పింఛనుదారులందరికీ ఆరోగ్యకార్డులు ఇవ్వాలి



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి శంకర్రావు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులందరికీ ఆరోగ్య కార్డులు శత శాతం మంజూరు చేయాలని ఏపీ ఖజానా శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.వి.శంకర్రావు విజ్ఞప్తి చేశారు. ట్రెజరీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆరో వార్షికోత్సవం సోమవారం విజయనగరం పింఛనుదారుల సమావేశ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శంకర్రావు మాట్లాడుతూ ఆరోగ్య కార్డుల కోసం పింఛనర్ల అందరి వద్ద సంబంధిత శాఖా అధికారులు సభ్యత్వ నమోదు పూర్తి చేసినప్పటికి కొంత మందికే కార్డులు మంజూరు చేశారన్నారు. నూతన వేతన సవరణ బకాయిలను తక్షణం విడుదల చేయాలని, ఫించనదారులకు బకాయి ఉన్న మేరకు డి.ఎలను సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా 75 ఏళ్లు నిండిన పింఛనర్లను సత్కరించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె.శేషావతారం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఖజానా శాఖాధికారి ఎ.ధర్మారావు, ఏపీ పింఛనర్ల ఫారమ్ ఛైర్మన్ జె.సత్యారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ముత్యాలరావు, జిల్లా సంఘం కార్యదర్శి జి.నారాయణ, పెద్దింటి అప్పారావు, రాఘవరావు ప్రసంగించారు. అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వరంగ బ్యాంకుల విలీనం నిలిపివేయాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ బ్యాంకుల విలీనాన్ని నిలిపివేయాలని యూఎఫ్‌బీయూ జిల్లా కన్వీనరు పి.సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం విజయనగరం ఎస్‌బీఐ బజారు శాఖ వద్ద మధ్యాహ్నం భోజన విరామం సమయంలో బ్యాంకు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీనం కారణంగా నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల మొండి బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఖాతాదారులపై విధిస్తున్న సేవారుసుంలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ధర్నాలో సభ్యులు చంద్రశేఖర్, గోవింద్, సూర్యలక్ష్మి, సంతోష్, గుప్తా, కిరణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

సంక్షేమంపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న సుబ్బారాయుడు

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: పదవులు అలంకరించే వ్యక్తులు సంక్షేమంపై దృష్టిపెడితే ఆ పదవులకు వన్నె తీసుకొచ్చిన వారవుతారని రాష్ట్ర రజక సేవా సంఘం అధ్యక్షులు కె.సుబ్బారాయుడు సూచించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన జిల్లా శాఖ సమావేశం అనంతరం ఆదివారం రాత్రి యువజన, మహిళా విభాగాలకు ఎన్నికలు నిర్వహించారు. రజకుల అభివృద్ధి, హక్కులు, సంక్షేమం తదితర విషయాలపై భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశిస్తూ ఆయా విభాగాలకు ఎన్నికలు నిర్వహించారు. యువజన విభాగానికి అధ్యక్ష, కార్యదర్శులుగా వి.సన్యాసిరావు, జి.శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా సీహెచ్ సరస్వతి, కె.ఆదిలక్ష్మిలను ఎన్నుకున్నారు. జిల్లా శాఖ అధ్యక్షులు మలిచర్ల దుర్గారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు మండలాల ప్రతినిధులు హాజరయ్యారు.

విధి నిర్వహణలో సేవలే గుర్తింపునిస్తాయి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: ఉద్యోగి తన విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని కోరుకొండ సైనిక్‌స్కూల్ ప్రిన్సిపల్ కల్నల్ రుద్రాక్ష అత్రి అన్నారు. సోమవారం కోరుకొండ సైనిక్‌స్కూల్లో సుదీర్ఘకాలం పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వైద్యాధికారి పి.ఎస్.శివశంకర్‌ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కోరుకొండ సైనిక్‌పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి తగట్టుగానే ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి స్క్వాడ్రన్‌లీడర్ మంతా సుబ్బారావు, సహాయ ప్రిన్సిపల్ జి.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



శివశంకర్‌ను సన్మానిస్తున్న రుద్రాక్షఅత్రి, సుబ్బారావు

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!

> జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం
> – భర్తృహరి

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... అమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది ఆటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.

మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు | 2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం | 2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం | 2016- ఒలింపిక్స్‌లో రజతం | 2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు


నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

ఎవరు భిన్నం?



ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క ☐
2. Dream క ☐
3. Elephant క ☐
4. Eye క ☐
5. Frog క ☐
6. Stick క ☐
7. Story క ☐
8. Pen క ☐

- కె.గోపాల పిళ్లై, సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: **ఒకే ఒకటి:** 1. కవి 2. కల 3. కరి 4. కన్ను 5. కప్ప 6. కర్ర 7. కథ 8. కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! **ఎవరుభిన్నం :** a


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్



దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి అశోక్‌గజపతి

ఆ లెక్కలు ఇస్తే.. ప్రయత్నిస్తా

'తోటపల్లి'కి ప్రత్యేక నిధులపై కేంద్ర మంత్రి అశోక్

పార్వతీపురం, న్యూస్‌టుడే: వ్యవసాయం సజావుగా సాగాలంటే సాగునీరు అవసరమని, అందుకు ప్రతీ నీటిబొట్టును సద్వినియోగం చేసుకొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు అన్నారు. సోమవారం పార్వతీపురంలోని వైటీసీ కేంద్రంలో దివ్యాంగులకు త్రిచక్రసైకిళ్లను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తోటపల్లి జలాశయానికి సత్వర సాగునీటి ప్రయోజన పథకం కింద రూ.77కోట్లు రావాలనే విషయాన్ని మంత్రి వద్ద ప్రస్తావించగా, తనకు ఆ శాఖకు సంబంధించిన లెక్కలు తెలియవన్నారు. తనకు ఆ వివరాలను కలెక్టరు ద్వారా అందిస్తే.. కేంద్రం నుంచి నిధులు అందేలా ప్రయత్నిస్తానని చెప్పారు. జంఝావతి జలాశయం గురించి తనకు సమాచారం లేదని అంగీకరిస్తూనే.. జిల్లా ప్రజాప్రతినిధిగా విషయం తెలుసుకోవాల్సిన బాధ్యత తనకు ఉందన్నారు. జంఝావతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించినట్లు చెబుతున్నారని, పనులు త్వరలో పూర్తిచేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు త్రిచక్రవాహనాలు తన చేతుల మీదుగా ఇవ్వడం గొప్ప కార్యక్రమంలో పాల్గొన్న సంతృప్తి ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ యువశిక్షణకేంద్రంలో వాయు సేనలో ప్రవేశం కోసం శిక్షణపొందుతున్న యువకులతో మంత్రి మాట్లాడారు. గౌరవభావంతో, క్రమశిక్షణగా ఉన్నారని, వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అభిప్రాయపడ్డారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ గెలుపును గురించి మంత్రి అశోక్ ప్రస్తావిస్తూ.. ప్రజాస్వామ్యంలో ఏది పెడితే అది మాట్లాడతామంటే కుదరదని అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షనాయకునికి భాష ఇప్పుడు నేర్పాలనుకోవడం కూడా అత్యాశే అవుతుందని ఎద్దేవా చేశారు. అందుకే ప్రజలు తమదైన సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు పూర్తిగా సాగునీటి పథకాలను తమ స్వార్థానికి వినియోగించుకున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చిత్తశుద్ధితో పనిచేసి తోటపల్లి జలాశయాన్ని పూర్తిచేసిందని, జంఝావతి ప్రాజెక్టును కూడా అదే తరహాలో పూర్తి చేస్తుందని ఆయన చెప్పారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ జగదీశ్వరరావు, ఎమ్మెల్యే చిరంజీవులు, కలెక్టరు వివేక్‌యాదవ్, ఐటీడీఏ పీవో లక్ష్మీశ ఉన్నారు.

అన్నదాతా మన్నించు..

క్షమాపణ కోరిన కేంద్రమంత్రి

పార్వతీపురం/గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంకల్పంతో సాకారం కార్యక్రమంలో నిర్వాహకులు వ్యవహరించిన తీరుకు కేంద్రప్రభుత్వం తరపున క్షమాపణలు కోరుకుంటున్నానని పౌరవిమానయానశాఖ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు పేర్కొన్నారు. సోమవారం గరుగుబిల్లి మండలంలోని ఉద్యానవన కళాశాలలో జరిగిన 'సంకల్ప సే సిద్ధి' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి అశోక్ నిర్వాహకులు తీరును జీర్ణించుకోలేక, రైతులకు క్షమాపణలు కోరారు. కేంద్రం ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని హాస్యాస్పదం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలోని స్ఫూర్తిని మీకు తెలియజేయకుండా, మీతో ప్రతిజ్ఞ చేయించాలనుకోవడం భారత పౌరునిగా తనకు కలచివేసిందన్నారు దేశానికి స్వాతంత్ర్యాన్ని సముపార్జించిన గాంధీజీ ప్రజలు గొర్రెల్లా ఉండాలని కోరుకోలేదన్నారు. స్వాతంత్ర్యానికి అర్థం తెలిసేలా ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమాలను రూపొందిస్తున్నారన్నారు. అయితే.. అవి ప్రజలకు చేరాల్సిన రీతిలో చేర్చే ప్రయత్నంలో ఇటువంటి లోపాల వల్ల ఫలితం రావడం లేదన్నారు. రసాయన ఎరువుల ఉపయోగించి పంటలు పండిస్తున్నందున అనారోగ్యం పెరుగుతోందన్నారు. ఆహారభద్రతకు ఇబ్బంది లేకుండా దిగుబడులు పెంచాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఆరోగ్యంతో పాటు నేల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. అందుకే సోయల్ హెల్త్‌కార్డులు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన మరో పార్టీ ఈ కార్యక్రమాన్ని వెనక్కి నెట్టేసిందని, దీన్ని మళ్లీ పునరుద్ధరించుకుంటున్నామని మంత్రి చెప్పారు. శాస్త్రవేత్తల ప్రయోగాల ఫలితాలు క్షేత్రస్థాయిలో సాకారమయ్యేందుకు సమీకృత వ్యవసాయ విధానంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఆహార ఉత్పత్తి పెంచాలని, అదే సమయంలో విలువలు పెరగాలని ఆకాంక్షించారు. త్యాగాలు చేసి ఒక సంకల్పంతో కృషి చేసి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, ఇప్పుడు దేశ ప్రగతిలో మనమంతా చైతన్యవంతమైన పాత్ర పోషించాల్సి ఉందని చెప్పారు. కొంత కష్టపడనిదే సాకారమయ్యేస్థితి లేదని, అందుకే సంకల్పాన్ని చేసుకొనేందుకు ప్రతిజ్ఞ బూనడం అవసరమన్నారు. ఈ ప్రయత్నంలో ప్రజలను భాగస్వాములను చేసేందుకే సంకల్పంతో సాకారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి వివరించారు. పంటలకు మెరుగైన ధరలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు అమలుచేయాలన్నారు. పంటలను నిల్వ చేయడానికి శీతలీకరణ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇందుకు కలిసికట్టుగా పనిచేయాలని, జాతి సంపదను పెంచడంలోను, ప్రగతి అడుగుల్లోను సహకరించాలని మంత్రి అశోక్ పిలుపునిచ్చారు. ఆ తర్వాత నిర్వహకులు రైతులతో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తారా?

(మొదటిపేజీ తరువాయి) చేసుకోవచ్చో, తెలియజేసేందుకు లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. ఈ దశలో మైకులు సరిగా లేకపోవడంతో ఏం ప్రదర్శిస్తున్నారో, ఏం చెప్తున్నారో తెలియని స్థితి ఏర్పడింది. వేదిక వెనుక ఒక మూలన తెర ఏర్పాటుచేయడం, అంతా వెనక్కి తిరిగి చూడాల్సి రావడం మంత్రికి ఒకింత విసుగు తెప్పించింది. రైతులకు ఏం చూపిస్తున్నారు? ఏం సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేవలం కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా ముగించి, వెళ్లిపోదామనే ధ్యాస తప్ప ఫలితం ఆశించి చేయడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంతా అయ్యాక.. 2022 నాటికి వ్యవసాయ దిగుబడులు రెండింతలు చేయాలనే సంకల్ప దీక్షకు ప్రతిజ్ఞ చేయాలని, అంతా లేచి చేతులు ముందుకు చాపాలని నిర్వాహకులు సూచించారు. రైతులకు ముందుగా కార్యక్రమం గురించి ప్రతిజ్ఞ ఎందుకు చేయాలి? దీని సారాంశం ఏమిటి? తెలియజేశారా? అని మంత్రి అశోక్ ప్రశ్నించారు. ప్రతిజ్ఞ ప్రతులు లేకపోయినా ఫర్వాలేదు.. చేతులు ముందుకు సాచి చెప్పినట్లు చెప్పండి చాలంటూ ఐసీఆర్ఐ నుంచి వచ్చిన శాస్త్రవేత్త బదులు ఇచ్చారు. దీంతో మంత్రి అశోక్‌లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. రైతులు గొర్రెలు అనుకుంటున్నారా? కార్యక్రమం ఏం చెబుతోంది, మీరేం చేస్తున్నారంటూ ఊగిపోయారు. ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడానికే ఇలా వ్యవహరించారని ఇలాగైతే.. ఏం సాధిస్తారని మంత్రి ప్రశ్నించారు. పాలకులకు చెడ్డపేరు తీసుకువచ్చేందుకే ఇలా చేస్తున్నారంటూ యంత్రాంగాన్ని నిందించారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఓటర్లు పట్టం కట్టారు

ఎమ్మెల్యే మృణాళిని

చీపురుపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి ఏ స్థాయిలో స్పందన ఉందో నంద్యాల ఎన్నికల ఫలితాలు చూస్తే తెలుస్తుందని మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ కిమిడి మృణాళిని అన్నారు. సోమవారం ఇక్కడ ఆమె విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల ప్రజలు ఇచ్చిన తీర్పు తెదునా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. చంద్రబాబునాయుడు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నంద్యాల ప్రజలు పట్టం కట్టారన్నారు. తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక ఆధిక్యతతో గెలిపించి ఓటర్లు స్ఫూర్తిని చాటారన్నారు. ఈ ఫలితం రాబోవు ఎన్నికల్లో తెదేపా విజయానికి సంకేతమని ఆమె పేర్కొన్నారు.

రెవెన్యూలో పదోన్నతులకు కౌన్సెలింగ్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో వీఆర్వో, ఉప తహసీల్దార్ల పదోన్నతులకు సోమవారం కౌన్సెలింగ్ జరిగింది. సంయుక్త కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్ తన ఛాంబరులో కౌన్సెలింగ్ నిర్వహించారు. వీఆర్యే నుంచి వీఆర్వోలుగా 17 మంది, సీనియర్ సహాయకులు నుంచి ఉప తహసీల్దార్లుగా ఏడుగురికి పదోన్నతులు కల్పించనున్నారు. మంగళవారం వీరికి ఉత్తర్వులు అందించనున్నట్లు కలెక్టరేట్ వర్గాలు తెలిపాయి.

మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం పట్టణంలోని బీసీ కాలనీ-వీటీ అగ్రహారం సమీపంలో మతిస్థిమితం లేని యువతి(20)పై అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడిగా అనుమానిస్తున్న వ్యక్తి వయసు 43 ఏళ్లు ఉంటాయి. గ్రామీణ స్టేషన్ పోలీసులు కథనం ప్రకారం...కాలనీలో తల్లిదండ్రుల వద్దనే యువతి ఉంటుంది. తల్లిదండ్రులు కూలి పనిచేసుకొని జీవనం సాగిస్తుంటారు. ఈనెల 25న తల్లి వినాయక చవితి రోజు సొంత పని మీద హైదరాబాద్ వెళ్లింది. అమ్మాయిని పక్కింటి వాళ్లకు చూడమని చెప్పి వెళ్లింది. ఆ రోజు మధ్యాహ్నం రంగులు వేసే వృత్తికి చెందిన అదే ప్రాంత నివాసి పి.ఆదినారాయణ ఇంట్లో ఎవరూ లేరని, యువతి ఒకరే ఉందన్న విషయం తెలుసుకొని లోపలికి ప్రవేశించాడు. గడియపెట్టి ఆమెపై అత్యాచారం చేశాడు. అయితే అతడు బయటకొచ్చి పారిపోతుండటాన్ని ఇరుగుపొరుగు కొందరు చూసి తల్లికి సమాచారం ఇచ్చారు. తల్లి విజయనగరం చేరుకొని యువతిని తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. సీఐ లక్ష్మణరావు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ఘటనా ప్రాంతానికి చేరుకున్న ఎస్సై ఎస్ఎస్ నాయుడు విచారణ చేపట్టారు. యువతిని వైద్య పరీక్షలు నిమిత్తం విజయనగరం ఘోషాసుపత్రికి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ఎస్ నాయుడు పేర్కొన్నారు.

సూర్యసదనంలో అష్టగణపతి యాగం

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి పట్టణంలో ఆధ్యాత్మిక క్షేత్రమైన సూర్యసదనంలో అష్టగణపతి యాగ మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రారంభించిన ఈ యాగం 25 రోజుల పాటు కొనసాగుతుంది. విశ్వశాంతి, లోకకల్యాణాన్ని కాంక్షించి యాగం చేపట్టినట్టు నిర్వాహకులు యాగాధ్వర్యులు వేమకోటి సూర్యనారాయణ శర్మ తెలిపారు. ఈ యాగానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుండడంతో సూర్యసదనంలో సందడి కనిపిస్తోంది.



గణనాథునికి పూజలు చేస్తున్న సూర్యనారాయణ శర్మ

జడ్పీ సీఈవో బాధ్యతల స్వీకరణ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా టి.వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సామర్లకోట శిక్షణకేంద్రం ఉప ప్రధానాచార్యులు నుంచి జిల్లాకు పదోన్నతిపై వచ్చారు. కలెక్టర్ వివేక్ యాదవ్‌ను కలిసిన అనంతరం బాధ్యతలు తీసుకున్నట్లు జడ్పీ వర్గాలు వెల్లడించాయి.

ముంచెత్తిన వానలు

(మొదటిపేజీ తరువాయి) కలిగింది. చినబొండపల్లి వద్ద చెట్టు కూలిపోయింది. రాకపోకలు నిలిచిపోయాయి. పుట్టూరు వద్ద రోడ్డుపైనే వర్షం నీరు పారడంతో ఉదయం అంతా రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారం రాత్రి భారీ వర్షపాతం నమోదయ్యింది. కురుపాంలో అత్యధికంగా 158 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదయ్యింది. కురుపాంలో విద్యుత్తు స్తంభాలు విరిగిపడ్డాయి. ద్విచక్రవాహనాలపై పడడంతో అవి నుజ్జునుజ్జయ్యాయి. ఆదివారం రాత్రి నుంచి కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. తోటపల్లికి వరదనీరు గుమ్మిడిగెడ్డ, వట్టిగెడ్డల నుంచి వచ్చిచేరడంతో 23 వేల క్యూసెక్కులు నీరు జలాశయంలోకి వచ్చిచేరింది. వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువ ప్రాంతానికి విడిచిపెడుతున్నారు. అయితే.. జియ్యమ్మవలస మండలం బాసంగి గ్రామంలోకి వరదనీరు చేరింది. గుమ్మలక్ష్మీపురం రేగిడిగెడ్డ పనులు పూర్తికాకపోవడంతో కాలువ అసంపూర్తిగా నిలిచిపోయింది. కారణంగా రేగిడిగెడ్డలోని నీరు పొలాల్లోకి వచ్చి చేరుతుంది. బెల్లిడి, బొడ్లగూడ గ్రామాల్లో రైతులకు ఇది ఇబ్బందికరంగా మారింది. చెరువులు నిండుకుండల్లా తొణకిసలాడుతుండడంతో వర్షాలు ఇంకా కురిస్తే.. గట్లు తెగే ప్రమాదం ఉంది. ప్రధానంగా పార్వతీపురం, కురుపాం మండలాల్లో ఈపరిస్థితి కనిపిస్తుంది. పార్వతీపురం మండలంలో వరదతాకిడికి గురైన ప్రాంతాల్లో నాట్లు కొన్ని చోట్ల మునిగిపోయాయి. పార్వతీపురం పట్టణానికి వరహాల గెడ్డ ప్రవాహం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నప్పటికీ గెడ్డను వెడల్పు చేయడం వల్ల ముంపు ప్రమాదం తప్పింది. అయితే.. సౌందర్య సినిమాహాలు వెనుక ఉన్న ప్రాంతంలో రహదారులు కోతకు గురయ్యాయి.

మిగిలిన చోట్ల మెరుగ్గా పరిస్థితి: మిగిలిన మండలాల్లో పంటలకు ఈవర్షాలు ఊతమిచ్చినట్లే కనిపిస్తున్నాయి. సీతానగరం, బలిజిపేట మండలాలను కరువుమండలాల్లో చేర్చే ప్రతిపాదన ఉంది. ఈదశలో వర్షాలు కురుస్తుండడం వల్ల వ్యవసాయానికి కొంత ఊతమిచ్చినట్లే కనిపిస్తుంది. బలిజిపేటలో పెద్ద వర్షపాతమేదీ నమోదు కాలేదని చెప్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్నవర్షాలు వ్యవసాయదారులకు ఆనందాన్ని నింపుతున్నాయని రైతులు చెప్తున్నారు.

జిల్లాలో సరాసరి వర్షపాతం 40.8 మిల్లీమీటర్లు

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం అన్ని మండలాల్లో వర్షపాతం నమోదైంది. జిల్లా సరాసరి వర్షపాతం 40.8 మిల్లీమీటర్లగా నమోదైంది. జామి 90.6 మి.మీ, ఎల్.కోట 90.2 మి.మీ, వేపాడ 72.5 మి.మీ, సీతానగరం 63.3 మి.మీ, పూసపాటిరేగ 59.5 మి.మీ వర్షపాతం నమోదయ్యాయి. అత్యల్పంగా తెర్లాం, గరివిడి, విజయనగరం, డెంకాడ మండలాల్లో 10 మిల్లీమీటర్ల లోపే వర్షపాతం నమోదైంది.

తోటపల్లికి వరద ఉద్ధృతి

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గరుగుబిల్లి మండలం తోటపల్లి జలాశయంలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. సోమవారం మధ్యాహ్నానికి జలాశయంలో 104.9 మీటర్లకు వర్షంనీరు చేరింది. దీంతో యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్తగా స్పిల్‌వే ఎనిమిది గేట్లలో ఏడు గేట్లు ఎత్తి సాయంత్రం 4 గంటల వరకు 35 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడిచి పెట్టారు. జలాశయంలో 39 వేల క్యూసెక్కులు నీరు చేరిందని, నదీతీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసినట్లు చెప్పారు.

ఇదే ప్రథమం..: తోటపల్లి జలాశయం స్పిల్వే రెగ్యులేటర్ నిర్మించిన తరువాత ఇంతపెద్ద మొత్తంలో వరదనీరు చేరడం ఇదే ప్రథమని అధికారులు చెబుతున్నారు. జూన్ 16, 17వ తేదీల్లో ఒడిశాలో కురిసిన వర్షాలకు జలాశయం నుంచి 98 వేల క్యూసెక్కులు నీరు విడిచిపెట్టగా మూడు రోజుల్లో 1.30 లక్షల క్యూసెక్కుల వరదనీరు చేరడంతో లక్ష క్యూసెక్కుల నీరు విడిచిపెట్టారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు 104.9 మీటర్లు అధికమొత్తంలో వరదనీరు చేరిందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒడిశాలో భారీవర్షాలు కురిస్తే ప్రమాదకర స్థాయి దాటే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. సోమవారం రాత్రికి వర్షాలు తగ్గుముఖం పడితే నాలుగు గేట్లు ద్వారా నీరు విడిచిపెడతామని ఇంజనీరింగు యంత్రాంగం తెలిపింది.

మట్టిగోడ కూలి మహిళ మృతి

రావుపల్లి(గరుగుబిల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: గరుగుబిల్లి మండలంలో కురుస్తున్న వర్షాలకు ఆదివారం రాత్రి రావుపల్లిలో ఓ పూరింటి గోడ కూలిన సంఘటనలో గాయపడిన బవిరిపూడి జయలక్ష్మి (80)ని 108 వాహనంలో పార్వతీపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మట్టిపెళ్లలు ఆమెపై పడడంతో తీవ్రంగా గాయపడింది. మృతురాలి కుటుంబ సభ్యులను సోమవారం తహసీల్దారు రాధాకృష్ణ పరామర్శించారు.

గురజాడ రచనలు జాతి మణిరత్నాలు

● ఘనంగా కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు ● కన్యాశుల్కం ఎప్పటికీ సజీవమే: మంత్రి గంటా



గురజాడకు నివాళులర్పిస్తున్న మంత్రి గంటా, పరకాల ప్రభాకర్, స్వాతిరాణి, మీసాల గీత ఇతర నాయకులు



కన్యాశుల్కంకు సంబంధించిన ప్లకార్డులతో గురజాడ పాఠశాల విద్యార్థులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: గురజాడ రచనల, గేయాలు జాతి మణిరత్నాలని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు కొనియాడారు. మహాకవి గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకం 125 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఉత్సవాలు విజయనగరంలో ఘనంగా జరిగాయి. మంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రభుత్వ మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సాహితీవేత్తలు, గురజాడ కుటుంబీకులు సత్యలాడ్జి కూడలిలో గల గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లాడ్జి కూడలి నుంచి గురజాడ స్మారక గృహం వరకూ ర్యాలీ జరిగింది. గురజాడ గృహంలో రజత ఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాల సావనీరు ఆవిష్కరించారు. సాహితీవేత్తలను, గురజాడ కుటుంబీకులు గురజాడ ప్రసాద్, ఇందిర తదితరులను సన్మానించారు. గురజాడ వినియోగించిన వస్తువులు, గృహాన్ని మంత్రి, మీడియా సలహాదారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ గురజాడ నాటకం కన్యాశుల్కం 125 ఏళ్ల ఉత్సవానికి హాజరుకావటం ఆనందంగా ఉందన్నారు. మహాకవి రచించిన 'దేశమంటే మట్టికాదోయ్' గేయం దేశభక్తిని తెలియజేస్తుందన్నారు. ఆనాటి సాంఘిక దురాచారాలు, విద్యావ్యవస్థ, సాంస్కృతిక సంప్రదాయాలు నేటి సమాజానికి ఈ నాటకం తెలియజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ మొజాయిక్ సాహితీ సంస్థ అధ్యక్షులు రామతీర్థం, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సహకారంతో గురజాడ రచించిన కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. గురజాడ నాటకం సాంస్కృతిక పునర్జీవనానికి నాందిగా నిలుస్తుందన్నారు. సాహిత్య ప్రక్రియలో కొత్త ఒరవడులు తీసుకొచ్చిందన్నారు. కన్యాశుల్కంలో పాత్రలు గిరీశం, రామప్పపంతులు, బుచ్చమ్మ, వెంకటేశం, అగ్నిహోత్రావధానులు పాత్రలు ఎంతో హాస్యభరితంగాను, సందేశ భరితంగా ఉంటాయన్నారు. ప్రపంచానికి గురజాడ రచనలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. డాక్టర్ ఎ.గోపాలరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే మీసాల గీత, జేసీ లఠ్కర్, ఆర్డీవో శ్రీనివాసరమూర్తి, మొజాయిక్ సాహితీ సంస్థ అధ్యక్షులు రామతీర్థ, గురజాడ కుటుంబీకులు ప్రసాద్, ఇందిర, డీపీఆర్వో రమేష్, సాహితీవేత్తలు స్వామి, తులసీ, ప్రకాష్, రామకృష్ణ, బి.ఎస్.మూర్తి, కృష్ణాజీ, తెదేపా జిల్లా అధ్యక్షులు మహంతి చిన్నంనాయుడు, భీశెట్టి బాబ్జీ, శివప్రసాద్‌రెడ్డి, గురజాడ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



గురజాడ రచనలను పరిశీలిస్తున్న మంత్రి గంటా తదితరులు

రెండు గంటల ఆలస్యంగా...

ఉత్సవాలు ప్రారంభ అనుకున్న సమయానికంటే రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు రావడంతో తెదేపా ప్రజాప్రతినిధులంతా అశోక్ బంగ్లాకు తరలివెళ్లారు. అక్కడి విజయోత్సవాల్లో పాల్గొన్నారు. దీంతో వారి కోసం వేచి ఉన్నవారంతా ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా అక్కడికి వచ్చిన విద్యార్థులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.



సత్యనారాయణకు సత్కరిస్తున్న ఎమ్మెల్యే పతివాడ, బేబినాయన తదితరులు

సమర్థ పాలన తెదేపా సొంతం: పతివాడ

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కర్రోతు ప్రమాణ స్వీకారం

భోగాపురం, న్యూస్‌టుడే: సమర్థవంతమైన పాలన తెలుగుదేశం పార్టీకే సాధ్యమని, ప్రధానంగా రైతు శ్రేయస్సుకోసం నిత్యం పాటుపడే గొప్ప పరిపాలకుడు చంద్రబాబు నాయుడు అని ఇ ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. సోమవారం భోగాపురంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కర్రోతు సత్యనారాయణ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యనారాయణ పదవి చేపట్టడంతో పాటు ఆ పదవికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. మరో అతిథిగా పాల్గొన్న బొబ్బిలి పురపాలిక మాజీ అధ్యక్షుడు బేబినాయన మాట్లాడుతూ పదవీ వ్యామోహంతో అబద్ధపు ప్రచారం చేసే వారికి నంద్యాల ప్రజల తీర్పు గుణపాఠమని అన్నారు. కార్యక్రమంలో భోగాపురం, డెంకాడ మండలాల ఎంపీపీలు కర్రోతు బంగార్రాజు, కంది చంద్రశేఖర్, జడ్పీటీసీ సభ్యురాలు పడాల రాజేశ్వరి, సీహెచ్‌సీ అధ్యక్షులు పతివాడ తమ్మినాయుడు, జిల్లా తెదేపా న్యాయ విభాగం అధ్యక్షులు అప్పలనాయుడు, నెల్లిమర్ల పార్టీ అధ్యక్షుడు గేదెల రాజీరావు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ముత్యాలరెడ్డి, తెదేపా జిల్లా యూత్ అధ్యక్షుడు కర్రోతు నర్సింగరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోటరావు, ప్రధాన కార్యదర్శి శీరపు శ్రీను, తెలుగు యువత అధ్యక్షులు అప్పలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం బాధితులకు దంత పరీక్షలు

కొనసాగుతున్న ప్రత్యేక వైద్యశిబిరం

శ్రీరంగరాజపురం (బలిజిపేట): బలిజిపేట మండల కేంద్రానికి శివారున ఉన్న శ్రీరంగరాజపురంలో రంగుమారిన దంతాలతో బాధపడుతున్న గ్రామస్థులను దంతవైద్యనిపుణులు ప్రత్యేక పరీక్షలు సోమవారం నిర్వహించారు. గళావల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి మాధవి ఆధ్వర్యంలో ఆ గ్రామ ప్రాథమిక పాఠశాలలో వైద్యశిబిరం కొనసాగుతోంది. బొబ్బిలి సీహెచ్‌సీకి చెందిన దంతవైద్యుడు లోపముద్ర, బాడంగి సీహెచ్‌సీకి చెందిన దంతవైద్యుడు కామేశ్వరరావు సేవలందించారు. గ్రామంలో 84 మంది పెద్దలకు, 33 మంది చిన్నారులకు దంత పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన మందులు, టూత్ పేస్టులు, బ్రష్‌లు అందజేశారు. వ్యక్తిగత ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలపై దంతవైద్యులు అవగాహన కల్పించారు. గ్రామంలో కీళ్లనొప్పులు, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగులకు వైద్యాధికారిణి మాధవి తనిఖీలు నిర్వహించారు. వైద్య సిబ్బంది సూర్యనారాయణ, గాయత్రి, నిర్మల, మరియమ్మ సహకారం అందించారు.

నక్సల్స్‌వి ఉనికి చాటుకునే ప్రయత్నాలే

విశాఖ డీఐజీ సీహెచ్ శ్రీకాంత్

గజపతినగరం, న్యూస్‌టుడే: విశాఖ రేంజి పరిధిలో నక్సల్స్ ప్రభావం పెద్దగా లేదని, అప్పుడప్పుడూ ఉనికిని చాటుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విశాఖ రేంజి డీఐజీ సీహెచ్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం గజపతినగరం పోలీసుస్టేషన్ పనితీరును పరిశీలించేందుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. పూర్తిగా రహదారి సౌకర్యం లేని విశాఖ అటవీ ప్రాంతానికి చేరువలో ఉన్న మల్కన్‌గిరి ప్రాంతంలో ఇటీవల గిరిజనుల వద్దకు వచ్చి వెళ్లారని, ఎప్పటికప్పుడు తమ బృందాలు గాలింపు చర్యలు చేస్తుండడంతో వారి ప్రభావం లేదని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లల్లో వారి కేడర్ తగ్గిందన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని, విశాఖ జిల్లా నుంచి పార్వతీపురానికి అటవీ ప్రాంతం గుండా రహదారి నిర్మించేందుకు అనుమతులు లభించాయని, అటవీశాఖ ఆధికారులతో ఇంజినీరింగ్ అధికారులు చర్చలు జరుపుతున్నారని అన్నారు. గంజాయి రవాణా విశాఖ జిల్లాలో జరిగేందని, అక్కడ దారులు మూసుకుపోవడంతో ఇతర మార్గాలను ఎన్నుకున్నారని, వాటిని నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గంజాయి సాగు చేసే ప్రాంతాలను గుర్తించి నివారించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. రహదారులపై ప్రమాదాలు తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రతీ మంగళవారం అధికారులతో సమావేశాలు జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు అప్రమత్తం కావాల్సి ఉందన్నారు. విజయనగరం జిల్లాలో సామాజిక అంశాలు, గుట్కాలు, గొలుసుదుకాణాలపై ఎస్పీ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని, వాటిని కిందిస్థాయి సిబ్బంది మరింత అంకితభావంతో అమలు జరిగేలా చూడాలన్నారు. పార్వతీపురం కాల్పుల కేసులో దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్టు తెలిపారు. గజపతినగరం ప్రాంతంలో ద్విచక్రవాహనాల దొంగతనాలు, ఏటీఎం మోసాలకు సంబంధించిన కేసులు అధికంగా ఉన్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశామని అన్నారు. కార్యక్రమంలో ఎస్పీ పాలరాజు, బొబ్బిలి డీఎస్పీ సౌమ్యలత, సీఐ లీలారావు, ఎస్సై వరప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఐజీ శ్రీకాంత్